సూర్య
తెలుగు దినపత్రిక
www.suryaa.com
వైఎస్ఆర్ కడప / అన్నమయ్య
15 శుక్రవారం, మార్చి 2024 పేజీలు: 08

# దూసుకెళ్తున్న కడప రెడ్డమ్మ



వాడ వాడలా మాధవీ రెడ్డి సుడిగాలి పర్యటనలు..

కడపలో టీడీపి జెండా ఎగరేస్తామంటూ ధీమా..

ఎవరికి అందని విధంగా శ్రీనివాసులు రెడ్డి వ్యూహాలు..

మహిళా శక్తిని చాటుతానంటున్న మాధవి రెడ్డి..

రాబోయే ఎన్నికల్లో కడపలో హోరాహోరి..

**కడప ఈ పేరు చెబితే టక్కున గుర్తొచ్చేది వైఎస్సార్ కుటుంబం. ప్రస్తుతం వైయస్సార్ కుటుంబానికి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి కంచుకోటగా ఉంటూ వరుస విజయాలతో మైనార్టీలకు పెట్టని కోటగా ఉన్న ఈ నియోజకవర్గంలో ఈసారి కొత్తగా టిడిపి తరపున బరిలోకి దిగి ఒక కడప రెడ్డమ్మ ప్రత్యర్థులకు సవాళ్లు విసురుతూ కడప నియోజకవర్గంలో హాట్ టాపిక్ గా మారారు. అది ఎంతలా అంటే అధికార పార్టీ నాయకులు ప్రతిరోజు ఆమెపై విమర్శలు చేస్తూ ముందుకు వెళ్తున్నారంటే ఆమె కడప నియోజకవర్గంలో చూపిస్తున్న ప్రభావాన్ని ఇట్టే అర్థం చేసుకోవచ్చు. మరి ఎవరు ఆమె అనుకుంటున్నారా కడప జిల్లా టిడిపి అధ్యక్షులు ఆర్ శ్రీనివాసులు రెడ్డి సతీమణి కడప అసెంబ్లీ అభ్యర్థి మాధవి రెడ్డి. ప్రస్తుతం ఈమెను చాలామంది ముద్దుగా కడప రెడ్డమ్మ అని కూడా పిలుచుకుంటున్నారు**

కడప జిల్లా బ్యూరో, మేజర్న్యూస్ : నిన్న మొన్నటి వరకు ఆమె ఎవరో వారి కుటుంబానికి తప్ప మిగిలిన వారికి తెలియదు. కానీ ప్రస్తుతం కడప అసెంబ్లీ నియోజకవర్గం లో ఎక్కడ చూసినా ఆమె పేరే వినిపిస్తుంది. కడప అసెంబ్లీ నియోజకవర్గానికి మాధవిరెడ్డి పేరు ప్రకటించినప్పుడు కొందరు అనుమానాలు వ్యక్తం చేశారు. అయితే ఆ అనుమానాలను పటాపంచలు చేస్తూ తాను ప్రత్యక్ష రాజకీయాలకు కొత్త అయిన తన కుటుంబంలోనే రాజకీయం ఉందని, రాజకీయాల్లో దగ్గరగా చూసిన మహిళగా ఒక మహిళా శక్తిని ఎలా చూపగలరో ఆమె నిరూపిస్తున్నారు. ప్రస్తుతం కడప నియోజకవర్గంలో నిరంతరం పర్యటిస్తూ, గడప గడపను తొక్కుతూ ప్రజల్లో చర్చకు పోతున్నారు. మైనార్టీలకు అడ్డాగా ఉన్న ఈ నియోజకవర్గంలో మాధవి రెడ్డి అడుగుపెట్టినప్పటి నుండి రాజకీయాలు మరింత వేడెక్కాయి. ముందు ఆమె అసలు పోటీయే కాదు అని లైట్ గా తీసుకున్నవారు కూడా ఇప్పుడు ఆమె ప్రచారం, సమస్యలపై మాట్లాడుతున్న తీరు చూసి ఈ కడప రెడ్డమ్మ ఖచ్చితంగా సత్తా చాటే అవకాశం ఉందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

**సమస్యల వెలికితీతలో రూటె వేరు..**

కడపల అసెంబ్లీ నియోజకవర్గంలో సమస్యలను వెలికి తీసి వాటిని ప్రజల ముందు ఉంచడంలో మాధవి రెడ్డి రూటే సపరేట్ అని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. సూటిగా సుత్తి లేకుండా సామాన్య ప్రజలకు కూడా అర్థం చేసుకునేలా ఆమె మాట్లాడుతున్న తీరు, అనేక సంవత్సరాల నుండి పేరుకుపోయిన సమస్యలపై ఆమె ప్రజలకు వివరిస్తున్న తీరు, అధికార పార్టీ వైఫల్యాలను ఎండ గట్టడంలో ఆమె ఫుల్ సక్సెస్ అవుతున్నారని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. టిడిపి జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు రెడ్డి అడుగుజాడల్లో మాధవి రెడ్డి ప్రజా సమస్యలను వెలికి తీయడంలోనూ, నాయకులకు కార్యకర్తలకు అందుబాటులో ఉండడంలోనూ ఆమె రూటే సపరేటు పలువురు ప్రశంసలు కురిపిస్తున్నారు. మొదటిసారి ప్రత్యక్ష ఎన్నికల్లో పోటీ చేస్తున్న ఆమె కడప అసెంబ్లీ నియోజకవర్గంలో ప్రజల్లోకి దూసుకు వెళ్తున్న తీరును చూసి పలువురు ప్రశంసలు కురిపిస్తున్నారు.

**ఈసారి హోరాహోరి తప్పదా..**

వైసీపీకి కంచుకోటగా మైనార్టీలకు అడ్డాగా ఉన్న కడప నియోజకవర్గంలో ఈసారి ఎన్నికలు హోరాహోరీగా జరిగే అవకాశం ఉందని, వైసీపీ టీడీపీలకు సమాన అవకాశాలు ఉన్నట్లు పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. గతంలో ఇక్కడ కాంగ్రెస్ వైసిపి నాయకుల దెబ్బకు టిడిపి పోటీ చేయడం తప్పిస్తే పెద్దగా ప్రభావం చూపిన అవకాశాలు తక్కువ. అయితే మాధవి రెడ్డి అభ్యర్థిత్వం ఖరారైన రోజు నుండి ఆమె కడప నగరంలో చేస్తున్న విస్తృత పర్యటనలు, ప్రజల్లో మమేకమైతున్న తీరు, అధికార పార్టీపై తనదైన శైలిలో విరుచుకుపడుతున్న నైజం, ఇటీవల చోటు చేసుకున్న కొన్ని సంఘటనలతో కడప అసెంబ్లీ నియోజకవర్గంలో వైసిపి టిడిపి మధ్య నువ్వా నేనా అనే 2లో



# మత్తులో యువత చిత్తు



## గంజాయి మత్తులో ఖాజీపేట యువత
## చోద్యం చూస్తున్న అధికారులు
## ఆందోళనలో తల్లిదండ్రులు,,,

ఖాజీపేట మేజర్న్యూస్: మత్తు.. మత్తు.. మత్తు.. ఈ మత్తుకు యువత చిత్తవుతుంది. ఒకప్పుడు మనం విదేశాలలోనో లేక టీవీలలోనో పేపర్లోనూ మత్తు పదార్థాల గురించి వింటూ ఉండేవాళ్ళం అయితే మన మారుమూల గ్రామాలలో కూడా ఎక్కడికక్కడ అంగట్లో సరుకుల మత్తు పదార్థాలు దొరికి ఆ మత్తుకు మనం రోజు చూసే యువత తూలుతూ బంగారు భవిష్యత్ నాశనం చేసుకుంటూ ఉంటె ఆ తల్లిదండ్రుల మానసిక పరిస్థితి ఎలా ఉంటుందో అర్థమవుతుంది కదా, మరి అలాంటి పరిస్థితి కడప జిల్లా కాజీపేట మండలంలో ప్రస్తుతం నెలకొంది.గంజాయి అంటేనే ఎక్కడో రాష్ట్రానికి మారుమూల అయినా అరకు ప్రాంతం అందరికీ గుర్తుకొచ్చేది. అది మారుమూల మన రాష్ట్ర సరిహద్దు కాబట్టి. అయితే గత కొన్ని సంవత్సరాలుగా గంజాయి మహమ్మారి రాష్ట్రమంతా వ్యాపించి యువతను యువత భవిష్యత్తును నాశనం చేసే స్థాయికి చేరింది. ఇప్పుడు ఎన్నడూ లేని విధంగా ఖాజీపేటకు కూడా విస్తరించింది. ఖాజీపేట మండలం కు చెందిన కొంత మంది యువత గంజాయి మత్తుకు అలవాటు పడి తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని, చర్యలు తీసుకొని అరికట్టాల్సిన అధికారులు చోద్యం చూస్తున్నట్లుగా యువత తల్లిదండ్రులు భావించి తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఖాజీపేట మండలంలోని కొంతమంది గతంలో క్రికెట్ బెట్టింగులకు, మట్కా బెట్టింగులకు పేకాటకు స్థావరాలు ఏర్పాటు చేసుకొని బెట్టింగ్ లు నిర్వహించేవారు. బెట్టింగ్ వల్ల ఎక్కువగా యువత నష్టాలు పాలై ఆ వ్యసనం నుంచి బయట పడలేక కొన్ని తీవ్ర నిర్ణయాలు తీసుకొని తల్లిదండ్రులకు క్షోభ కూడా కలిగించారు. అదేవిధంగా ఇప్పుడు ఖాజీపేట పంచాయతీ పరిధిలోని బీసీ కాలనీ, పుల్లూరు పంచాయతీ పరిధిలోని సర్వం ఖాన్ పేట గ్రామాలలో కొంతమంది యువత గంజాయికి అలవాటు పడి మత్తులో తూలుతూ విచ్చలవిడిగా వ్యవహరిస్తున్నారనే సమాచారం పలువురికి తెలిసి ఖాజీపేటకు గంజాయి సరఫరా అవుతుందని ఆశ్చర్య పోతున్నారు. వీలైనంత తొందరగా అధికారులు చర్యలు తీసుకొని గంజాయిని ఖాజీపేటకు రాకుండా అరికడితే యువత దారిలోకి వస్తుందని, అసలు ఈ గంజాయి సరఫరాకు సహకరిస్తుంది ఎవరూ , ఎక్కడ నుండి సరఫరా అవుతుందో తెలుసుకుంటే చర్యలు తీసుకునే అవకాశం ఉంటుందని, అధికారులు కూడా ఆ విధంగా చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.



# రెండో జాబితాలో ముగ్గురికి చోటు

కమలాపురం నుండి యువనేత
-ప్రొద్దుటూరు నుండి వరద,,
మదనపల్లి నుండి మైనారిటీ
- పక్కాగా టిడిపి అభ్యర్థులు రంగంలోకి
-సంబరాల్లో అభ్యర్థులు,,
అసంతృప్తిలో ఆశావహులు
రెండో విడత అభ్యర్థుల్లో జోష్,, 4లో



అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్న్యూస్ : టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడు రెండో విడత అభ్యర్థులను ప్రకటించారు. కడప, అన్నమయ్య జిల్లాలకు సంబంధించి రెండో విడతలో ముగ్గురు అభ్యర్థులకు స్థానం కల్పించారు. ఇందులో కమలాపురం నియోజవర్గం నుండి పుత్త నరసింహారెడ్డి వారసుడు యువనేత పుత్తా చైతన్య రెడ్డికి మొదటిసారి అవకాశం కల్పించారు. అలాగే ప్రొద్దుటూరు నుండి సీనియర్ నేత అనేకమార్లు ప్రొద్దుటూరు ఎమ్మెల్యేగా పనిచేసిన నంద్యాల వరదరాజు రెడ్డికి మరోసారి అవకాశం కల్పించారు. అలాగే అన్నమయ్య జిల్లా మదనపల్లి నుండి మైనార్టీ అభ్యర్థి, మాజీ ఎమ్మెల్యే షాజహాన్ భాషను రంగంలోకి దించారు. మరి అభ్యర్థిత్వం పొందిన వారు జోష్ లో ఉంటే, ఇవే నియోజకవర్గాల నుండి టికెట్లు ఆశించిన వారు మాత్రం అసంతృప్తిలోనవుతున్నారు. మరి టిడిపి అధిష్టానం పక్కా సర్వేలతో ప్రస్తుత పరిస్థితులను అంచనా వేసుకుని, గెలుపు గుర్రాలకే అవకాశం కల్పించినట్లు అధిష్టానం చెబుతున్న ఇక్కడ స్థానికంగా టికెట్లు ఆశించిన వారు మాత్రం అసంతృప్తి రాగాలు వినిపిస్తున్నారు. ప్రస్తుతం కడప అన్నమయ్య, జిల్లాలలో రైల్వే కోడూరు, రాజంపేట, బద్వేలు, జమ్మలమడుగు నియోజకవర్గాలు తప్ప మిగిలిన నియోజకవర్గం అభ్యర్థులను ప్రకటించారు. ఈ నాలుగు నియోజకవర్గాల్లో కూడా జనసేన బీజేపీ పార్టీలతో పొత్తులు ఉండడంతో వారికి కేటాయించే అవకాశాలు మెండుగా ఉండడంతో మిగిలిన నియోజకవర్గాల్లో టిడిపి అభ్యర్థులను ప్రకటించింది. మరి నేడు ప్రకటించిన అభ్యర్థుల బలాబలాలు ఏంటో ఒకసారి చూద్దాం.

**కమలాపురం పుత్తా చైతన్య రెడ్డి,,**

## దూసుకెళ్తున్న కడప రెడ్డమ్మ

(మొదటి పేజీ తరువాయి)



పరిస్థితుల్లో రాజకీయాలు నెలకొని ఉన్నాయి. మొత్తానికి మొదటిసారి అడుగు పెడుతున్న రాజకీయాల్లో తనదైన శైలిలో దూసుకు వెళుతూ తమ కుటుంబ రాజకీయ నేపథ్యాన్ని చక్కగా వినియోగించుకుంటూ మాధవి రెడ్డి కడప రెడ్డమ్మగా ప్రస్తుతం అందరి నోట్లో నానుతున్నారు. మరి చూడాలి కడప మరి చూడాలి కడప అసెంబ్లీ నియోజకవర్గంలో రాబోయే ఎన్నికల్లో ఏ సంచలనం నమోదు కాబతుందో.

## సైనిక్ ప్రవేశ పరీక్షల్లో సత్తాచాటిన మురళి కోచింగ్ సెంటర్



రాయచోటి,మేజర్ న్యూస్ : 2024 సైనిక్ స్కూల్ ప్రవేశ పరీక్ష ఫలితాలలో అన్నమయ్య జిల్లా కేంద్రమైన రాయచోటి పట్టణంలోని కొత్తపేటలో గల మురళి నవోదయ అండ్ సైనిక్ కోచింగ్ సెంటర్ విద్యార్థులు విజయ దుందుభి మోగించారు.గురువారం విడుదలైన పరీక్ష ఫలితాలలో మురళి సైనిక్ అండ్ నవోదయ కోచింగ్ సెంటర్ కు చెందిన వెంకట లిఖిత్,తుషార్ రెడ్డి,అత్విబ్ లు 300 మార్కులు గాను 269 మార్కులతో తెలుగు రాష్ట్రాల్లో విజయకేతనం ఎగురవేగా,250 మార్కులకు పైగా 12 మంది విద్యార్థులు సాధించగా 200 మార్కులు పైగా 53 మంది విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు.మురళి నవోదయ అండ్ సైనిక్ కోచింగ్ సెంటర్ నుండి మొదటి ప్రయత్నంలోనే తుషార్ రెడ్డి(269)వెంకట లిఖిత్(269) తనీష్(267)హేమకేష్(264)గార్గేయరామ్(258)శౌర్య వర్మ(256)మహీధర్ రాయల్(255)గగన్ తేజ్(250)దుర్జయ్(250)లు 250 మార్కులకు పైగా సాధించగా,రెండవ ప్రయత్నంలో అత్విబ్(269) జగదీశ్వర్ రెడ్డి(264)అక్షయ్ కుమార్ రెడ్డి లు (253)ఉత్తమ ఫలితాల ప్రభంజనం సృష్టించారు.వీరితో పాటు మరో 41 మంది విద్యార్థులు 200 మార్కులకు పైగా సాధించి మరో సారి మురళి నవోదయ అండ్ సైనిక్ కోచింగ్ సెంటర్ పేరును తెలుగు రాష్ట్రాల్లో మారు మ్రోగించారు.2024 సంవత్సరానికి సంబంధించి గురువారం విడుదలైన సైనిక్ స్కూల్ ప్రవేశ పరీక్ష ఫలితాలలో తెలుగు రాష్ట్రాల్లో ప్రభంజనం సృష్టిస్తూ అత్యధిక శాతం మంది విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేందుకు కృషి చేసిన ఉపాధ్యాయ బృందాన్ని సహకరించిన తల్లిదండ్రులను కష్టపడి చదివి ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను మురళి సైనిక్ అండ్ నవోదయ కోచింగ్ సెంటర్ కరస్పాండెంట్ సరితా దేవి,డైరెక్టర్ కొండూరు మురళి మోహన్ రాజులు అభినందించారు.

## చెన్నకేశవ స్వామి దేవస్థానం పూజ కార్యక్రమం



పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ : పోరుమామిళ్ల మండలం రంగసముద్రం గ్రామ పరిధిలో ఉన్న శ్రీ చెన్నకేశవ స్వామి దేవస్థానం భూమి పూజ గురువారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ సలహాదారు పోతిరెడ్డి నాగార్జున రెడ్డి , ఆలయ ధర్మకర్త దేశాయ్ శారదమ్మ ,మార్కారెడ్డి , రంగసముద్రం సర్పంచ్ చిత్త రవి ప్రకాష్ రెడ్డి, జెడ్పిటిసి ముత్యాల ప్రసాద్, చిన్ను రాజశేఖర్, జిల్లా బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి దేరంగుల గురయ్యా వైసీపీ నాయకులు భక్తులు ప్రజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాగార్జున రెడ్డి శారదమ్మ మాట్లాడుతూ దాదాపు 500 సంవత్సరాల క్రితం కృష్ణదేవరాయల కాలంలో నిర్మించబడి ఎంతో వైభవాన్ని జరుపుకున్న శ్రీ చెన్నకేశవ స్వామి దేవస్థానం గుప్త నిధుల కోసం తవ్వడం అనేక దపాలుగా జరిగింది . ప్రస్తుతం ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తిరుపతి శ్రీవాణి టచ్ ద్వారా ఒక కోటి 28 లక్షల రూపాయలు మంజూరు కావడం టెండర్ పూర్తి అయ్యి పనులు కూడా ప్రారంభించడం జరిగింది.

# కలిసి నడుద్దాం మంచి ఫలితాలు సాధిద్దాం

### ఆంధ్ర రాష్ట్ర భవిష్యత్తు కోసమే పొత్తులు.. పులివెందుల టిడిపి ఇన్‌చార్జి బీటెక్



పులివెందుల మేజర్‌న్యూస్ : పార్టీ పెద్దల సముచిత నిర్ణయం మేరకు కలిసికట్టుగా పనిచేసి మంచి ఫలితాలు సాధిద్దామని ఆంధ్ర రాష్ట్ర భవిష్యత్తు కోసమే భారతీయ జనతా పార్టీ, తెదేపా మరియు జనసేన పార్టీల కలయిక అని పులివెందుల తెదేపా ఇన్చార్జి బీటెక్ రవి పేర్కొన్నారు. గురువారం స్థానిక తెదేపా కార్యాలయం నందు భారతీయ జనతా పార్టీ మరియు జనసేన పార్టీ నాయకుల కార్యకర్తల సంయుక్త సమావేశంలో మిత్రపక్షాలను సాదరంగా ఆహ్వానిస్తూ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి, జనసేన, తెదేపా పొత్తు కరారైనప్పటినుండి వైకాపా అధినాయకత్వం మరియు వైకాపాశ్రేణులు ఒక రకమైనటువంటి అభద్రతాభావానికి గురి కావడం జరుగుతోందని, దేశవ్యాప్తంగా మోడీ హవా స్పష్టంగా కనిపిస్తోందని రాష్ట్ర భవిష్యత్తును అరాచక శక్తుల నుండి కాపాడేందుకు కేంద్రంతో స్నేహపూర్వక సాహిత్యాన్ని పెంపొందించుకుంటూ రాష్ట్ర భవిష్యత్తుకు ఉపయోగపడేలా కేంద్ర సహాయ సహాయ సహకారాలు ఉండాలన్న ఆలోచనలో భాగంగా పొత్తులతో ముందుకు వెళ్లడం జరుగుతుందని, త్వరలోనే రాష్ట్ర వ్యాప్త ఎన్నికల ప్రచారంలో భాగంగా మోడీ, చంద్రబాబు, పవన్ కళ్యాణ్ లు పాల్గొనడం జరుగుతుందని ఆనాటి నుండే రాష్ట్రంలో వైకాపా ప్రభుత్వ పతనం ప్రారంభమవుతుందని, రానున్న కాలంలో ప్రణాళికాబద్ధంగా ఆయా మండల స్థాయిలో ఉన్నటువంటి భారతీయ జనతా పార్టీ, తెదేపా మరియు జనసేన నాయకుల సమావేశాన్ని ఏర్పాటు చేసి కలిసికట్టుగా ముందుకు వెళ్లేందుకు మార్గాన్ని సృష్టిస్తామని, పులివెందులలో గత నాలుగైదు ఎలక్షన్ల నుండి ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నిక జరగలేదని ప్రధానంగా కొన్ని బూతులలో ఏకపక్షంగా జరిగాయని కానీ మిత్రపక్షాలు అందించే ధైర్యంతో ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించే విధంగా ఎవరి ఓట్లు వారు వేసుకునే విధంగా పోరాడుతామని, తెదేపా శ్రేణుల మరియు మిత్ర పక్షాల సహాయ సహకారాలతో పులివెందులలో విజయం సాధించే దిశగా అడుగులు వేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు శశిభూషణ్ రెడ్డి, కార్యకర్తలు. జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సబ్ రిజిస్టర్ ఆఫీస్ ప్రమాదముపై చర్యలు ఉండవా!

### సబ్ రిజిస్టర్ ఆఫీస్‌లో పనిచేస్తున్న సిబ్బంది పనితీరుపై తీవ్రస్థాయిలో విమర్శలు



చిట్వేలి, మేజర్‌న్యూస్ : అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం చిట్వేలి సబ్ రిజిస్టర్ ఆఫీస్ లో జరిగిన ప్రమాదం జిల్లాస్థాయిలో చర్చాంసా నియం అయినప్పటికీ బాధ్యులపై ఎలాంటి చర్యలు తీసుకోలేదని కేవలం ప్రమాదవశత్తుమాత్రమే ఇది జరిగిందని తెలియజేయడం సబ్ రిజిస్టర్ మరియు జిల్లాస్థాయి ఉన్నత అధికారులపై తీవ్రస్థాయిలో విమర్శలు ఉన్నాయి .అత్యంత విలువైన రికార్డులు నిలయమైన సబ్ రిజిస్టర్ కార్యాలయంలో ఉన్నటువంటి సిబ్బంది అనునిత్యం అప్రమత్తంగా ఉండాలి కంప్యూటర్లు భద్రపరిచే గది తక్కువ టెంపరేచర్ తక్కువఉండే విధంగా చూసుకోవాల్సిన బాధ్యత అక్కడ పనిచేసే సిబ్బంది పైన ఉంది. దాదాపు సంవత్సరము రోజుల నుంచి అక్కడ ఏసీ పనిచేయకపోవడం పనిచేసే సిబ్బంది పట్టించుకోకపోవడం వల్లనే ప్రమాదాలు జరిగాయని రికార్డులకు ప్రమాదం జరిగి ఉందని ప్రజలు బహిర్గతంగా చర్చించుకుంటూ ఉన్నప్పటికీ రికార్డులకు ఎలాంటి నష్టం జరగలేదని తెలియజేయడం సబ్ రిజిస్టర్ వంతు అయినది. రిజిస్ట్రేషన్ పేపర్లు తిరిగి ఇవ్వడానికి దాదాపు రెండు నుండి మూడు నెలల వరకు పడుతుందని రిజిస్ట్రేషన్ చేసుకున్న లబ్ధిదారులు సబ్ రిజిస్టర్ కార్యాలయం పై తీవ్ర స్థాయిలో విమర్శలు చేస్తున్నారు. తము చాలా సుదూర ప్రాంతాల నుంచి ఇక్కడికి రావాల్సి వస్తుందని తమ్ ఎప్పుడు వచ్చినా ఇక్కడ సర్వర్ పని చేయడం లేదనో సాంకేతిక సమస్యలను షా కుచెబుతూ పత్రాలు ఇవ్వడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆరాకోరా సౌకర్యాలతో సబ్ రిజిస్టర్ కార్యాలయము ఉండడం మూడు మండలాల నుండి వచ్చే ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు అన్నది వాస్తవం. ముఖ్యంగా మహిళలు రిజిస్ట్రేషన్ పర్పస్ కోసం వచ్చినప్పుడు ఆఫీసులో మరుగుదొడ్డి సౌకర్యం కూడా లేకపోవడం ప్రజలు బాధలు చాలా వర్ణ ఉన్నాయి వివాహ ధ్రువీకరణ పత్రానికి చిట్వేల్ సబ్ రిజిస్టర్ కార్యాలయం దాదాపు 2000 నుండి 3000 వరకు తీసుకుంటున్నట్లు ప్రజలు చర్చించుకుంటున్నారు ఎవరైనా లబ్ధిదారులు అక్కడికి వెళితే ఏదో ఒకరకంగా కారణం చూపిస్తూ వాటిని రిజెక్ట్ చేయడము అదే అక్కడ పని చేసే మీడియేటర్లు వెళ్ళినప్పుడు అక్కడ పనిచేసే సిబ్బంది వంతుగా ఉన్నదని ప్రజలు చర్చించుకుంటున్నారు కార్యాలయంలో పనిచేసే సిబ్బంది కూడా సమయపాలన పాటించడం లేదని కొత్తగా వచ్చిన 2.0 సాఫ్ట్వేర్ పైన పనిచేసే సిబ్బందికి పూర్తి అవగాహన లేక ప్రజలకు చాలా ఇబ్బందికరంగా మారిందని తీవ్ర స్థాయిలో వారిపై విమర్శలు వస్తున్నాయి ఏది ఏమైనప్పటికీ చిట్వేల్ సబ్ రిజిస్టర్ ఆఫీస్ కొంతమంది ప్రైవేటు వ్యక్తుల పైన ఆధారపడి ఉందని కొంతమంది వ్యక్తులు తమ పని కావడానికి మరో రకంగా సబ్ రిజిస్టర్ పై ఒత్తిడి చేస్తున్నారని ప్రజలలో గుసగుసలు వినిపిస్తున్నాయి ఏది ఏమైనప్పటికీ జిల్లా స్థాయి ఉన్నతాధికారులు చిట్వేల్ సబ్ రిజిస్టర్ ఆఫీసుపై ప్రత్యేక చొరవ చూపి ప్రైవేటు వ్యక్తుల ఆధిపత్యాన్ని తొలగిస్తారని ప్రజల్లో ఆశిస్తున్నారు రిజిస్ట్రేషన్ కోసం రైతులు ప్రత్యక్షంగా రిజిస్టర్ దగ్గరికి వెళ్లి తమ భూమికి రిజిస్ట్రేషన్ చేయడానికి ఎంత ఖర్చు అవుతుంది తమకు తెలియజేయాలని సబ్ రిజిస్ట్రార్ను అడగాలి వారు తమ భూమికి ఎంత ఖర్చవుతుందో తెలియజేస్తారు చిట్వేల్ సబ్ రిజిస్టర్ ఆఫీసులో ఈ పర్పస్ జరగడం లేదు మధ్యవర్తులను సంప్రదించినట్లయితే భారీ స్థాయిలో డబ్బులు వసూలు చేస్తున్నారని దళారులను నమ్మవద్దని రిజిస్ట్రేషన్ కార్యాలయ సిబ్బంది హెచ్చరిస్తున్నారు ప్రత్యక్షంగా కార్యాలయ సిబ్బందిని సంప్రదించాలని వారు తెలియజేశారు.

# ఆసుపత్రి సేవలు పేదలు వినియోగించుకోండి

### ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డి

తంబళ్లపల్లె, మేజర్‌న్యూస్ : తంబళ్లపల్లె నియోజకవర్గ కేంద్రంలోని 50 పడకల ఆసుపత్రి భవిష్యత్తులో మారుమూల ప్రాంతాలలోని నిరుపేద రోగులకు కార్పొరేట్ స్థాయి వైద్యం అందివ్వడం ఓ వరమని ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డి కొనియాడారు. గురువారం తంబళ్లపల్లె సిహెచ్సి లో సుమారు 4.65 కోట్లతో నిర్మించిన ఆసుపత్రి అదనపు భవనాలను ఆయన లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ తంబళ్లపల్లె ప్రభుత్వ ఆసుపత్రి స్థాయి పెరగడంతో ఇక్కడ అన్ని రకాల వ్యాధులకు పరీక్షలతో పాటు నిర్ధారణ, ఆపరేషన్లు, ముఖ్యంగా మహిళలకు, శిశువులకు ఆధునిక వైద్య సేవలు అందుతాయన్నారు. తంబళ్లపల్లె ఆసుపత్రి పరిధిలో మండలంలోని రోగులతో పాటు పెద్దమండెం, సత్యసాయి జిల్లా ఎన్ పి కుంట, కడప జిల్లా శివారులోని వందలాది గ్రామాలలోని ప్రజలకు వైద్య సేవలు అందించే ప్రధాన కేంద్రంగా నిలుస్తుంది అన్నారు. దీంతోపాటు స్థానికంగా రోగులకు ఏ చిన్న మైనర్ ఆపరేషన్ చేయాలన్న, అత్యవసర కేసుల పరిష్కారానికి సుదూర ప్రాంతంలోని మదనపల్లికి తరలించాల్సి వచ్చేది. అయితే నేడు వారి సమస్యలను గమనించి ఆసుపత్రి అదనపు భవనాలకు నిర్మిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా మెడికల్ ఆఫీసర్ వెంకట్రామయ్య మాట్లాడుతూ తంబళ్లపల్లె ప్రభుత్వ ఆసుపత్రి లో ఎలాంటి సమస్య వచ్చినా ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి స్పందించిన తీరు అభినందనీయమని కొనియాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆసుపత్రిలో భవన సముదాయాన్ని, రోగుల వార్డులు, పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేసి పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

# 1901 మందికి వైఎస్ఆర్ చేయూత

యర్రగుంట్ల, మేజర్‌న్యూస్ : రాష్ట్రవ్యాప్తంగా నాలుగో విడత వైఎస్ఆర్ చేయూత పథకం ద్వారా మహిళల అభ్యున్నతికి వైయస్సార్ ప్రభుత్వం వచ్చిన ప్పటినుండి 45 –60 మధ్య సంవత్సరాల ప్రతి ఎస్సీ ఎస్టీ మైనార్టీ అక్క చెల్లెమ్మ లకు ఒక్కొక్కరికి 18750 చొప్పున అందిస్తూ వస్తున్నా వైస్సార్ చేయూత ను గత వారం ముఖ్యమంత్రి విడుదల చేయటం జరిగింది. అందులో భాగంగా గురువారం పట్టణ శివార్లలో ని ఎస్పి ఫంక్షన్ హాల్ నందు మండల పరిధిలోని 1901 మందికి లబ్ధిదారులకు 12.56 కోట్ల మెగా చెక్కును జమ్మలమడుగు ఎమ్మెల్యే డాక్టర్ మూలే సుధీర్ రెడ్డి ముఖ్య అతిథులుగా విచ్చేసి లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ మహిళలు సంతోషంగా ఉంటే, ఆ కుటుంబం అభివృద్ధి చెందుతుందని నమ్మిన ఒకేఒక్క ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అని అన్నారు. మున్సిపల్ చైర్మన్ మూలే హర్షవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ మహిళలు అభివృద్ధి చెందాలంటే మళ్ళీ జగన్ సీఎం చేసుకోవాల న్నారు. జడ్పిటిసి తమ్మిశెట్టి బాలయ్య మాట్లాడుతూ అమ్మ ఒడి, విద్య దీవెన, ఏటువంటి ప్రభుత్వ పథకాలు అన్నీ కూడా నేరుగా మహిళల ఖాతాలో జమ చేసే సీఎం మళ్లీ దొరకరని, మహిళల అభివృద్ధి ప్రభుత్వ ధ్యేయమన్న ఇలాంటి సీఎంను జగన్మోహన్ రెడ్డిని సీఎంగా, ఎమ్మెల్యేగా సుధీర్ రెడ్డిని చేసుకోవడం మన బాధ్యత అన్నారు. చెక్కుల పంపిన అనంతరం వెలుగు ఏపీఎంలు ఎమ్మెల్యే సుధీర్ రెడ్డికి శాలువా, పూలమాల జ్ఞాపకాలతో సన్మానించారు. ఈ కార్యక్ర మంలో మండల ఉపాధ్యక్షులు మోహన్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ రామకృ ష్ణయ్య, ఎంపీడీవో, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు, వార్డు కౌన్సిలర్లు, వెలుగు ఏపీఎం, ఎర్రగుంట్ల మెప్మా సిబ్బంది, మండల పరిధిలోని చేయూతలద్దర్లు భారీ సంఖ్యలో తదితరులు పాల్గొన్నారు.



## ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గెలిపించండి

### 22వ వార్డు కౌన్సిలర్ లక్ష్మీ భార్గవి



పులివెందుల అర్బన్, మేజర్‌న్యూస్: పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని 22వ వార్డు కౌన్సిలర్ లక్ష్మీ భార్గవి మరియు వైకాపా నాయకులతో కలిసి విస్తృత ప్రచారాన్ని నిర్వహించారు. వాటిలో భాగంగా గురువారం 22వ వార్డులో ప్రతి గడపగడపకు వెళ్లి వైకాపా ప్రభుత్వం అందిస్తున్నటువంటి సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి అందుతున్నాయా లేవా అని అడిగి తెలుసు కుంటూ, ప్రజలకు సంక్షేమ ఫలాలను చేరవేస్తున్న తీరు విప్లవాత్మకం అని, తమ అమూల్యమైన ఓటును ఫ్యాన్ గుర్తుకు వేసి అత్యధిక మెజారిటీతో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని, ఎంపీ అవినాష్ రెడ్డిని గెలిపించాలని వార్డు ప్రజలు అభ్యర్థిస్తూ, 22వ వార్డులో ముమ్మరంగా ప్రచారాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు కొత్త రవికుమార్, వైకాపా నాయకులు మధుసూదన్ రెడ్డి, శేఖర్ రెడ్డి, శ్రీరామ సుబ్బయ్య, రమేష్, సోముడు, చాంద్‌బాషా, దాసు కృష్ణ రెడ్డి, చివాలయ కన్వీనర్ ప్రవీణ్ పార్వతి ఇతర వైకాపా నాయకులు, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## దుత్తలూరు లో అంగన్వాడీ కేంద్రం లో పోషక పక్వాడ కార్యక్రమం



జమ్మలమడుగు, మేజర్‌న్యూస్ : జమ్మలమడుగు ఐసిడిస్ ప్రాజెక్ట్ పరిధి లో గల అంగన్వాడీ కేంద్రంలో ప్రధాన మంత్రి ప్రవేశ పెట్టిన పోషణ పక్వాడ కార్యక్రమం నిర్వహించారు గురువారం ఈ కార్యాక్రమానికి ముఖ్య అతిదులు గా హాజరైనా దూత్తలూరు స్కూల్ హెడ్ మాస్టర్ కె. రమేష్ సూపర్ వైజర్ గౌసియా హాజరు అయ్యారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతు పోషణ పక్వా డ్ యొక్క ముఖ్య ఉదేశ్యం గురించి పిల్లల తల్లీ తండ్రులకు తెలిపారు. అంగ న్వాడీ కేంద్రాలలో పిల్లలకు పంపిణీ చేస్తున్న పౌష్టి ఆహారాన్ని తినిపించడం వల్ల పిల్లలు ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. అంతే కాకుండా అంగన్వాడీ కేంద్రాలలో తల్లుల కు ఇస్తున్న భోజనంతో పాటు కోడి గుడ్డు తినిపించాలని తెలిపారు. అలాగే చిన్న పిల్లలకు ప్రతి రోజు మధ్యాహ్నం కోడిగుడ్డు కూడ తినిపించాలని అన్నారు. అంగన్వాడీ కేంద్రలలో ప్రతీరోజు ఆకు కూరలతో కూడిన భోజనాని తినిపిస్తే విటమిన్ బాగా పెరుగుతాయాన్ని అన్నారు. ఈ కార్యక్రమం లో జీఎస్క్ నాగలక్ష్మి అంగన్వాడీ టీచర్ ముంతాజ్ బేగం పిల్లల తల్లులు, చిన్నారులు పాల్గొన్నారు.

## వైసీపీ విద్యార్థి విభాగం జిల్లా కోశాధికారిగా రాఘవేంద్ర రెడ్డి ఎంపిక



పులివెందుల,మేజర్‌న్యూస్ : పులివెందుల నియోజకవర్గం విద్యార్థి విభాగం లో ప్రధాన కార్యదర్శి గా విద్యార్థుల భవిష్యత్ దృష్ట్యా ఎనలేని సేవలు అందించిన సింహాద్రిపురం గ్రామానికి చెందిన యాగంటి రాఘవేంద్ర రెడ్డి సేవలను గుర్తించి వైసీపీ అధిష్టానం రాఘవేంద్ర రెడ్డి ని వైసీపీ విద్యార్థి విభాగం జిల్లా కోశాధికారిగా నియమించడం పట్ల రాఘవేంద్ర రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ పార్టీ అధిష్టానం నామీద నమ్మకం తో నాకు అప్పగించిన బాధ్యతలు నిక్కచ్చిగా నిర్వర్తిస్తానని నాకు ఈ పదవి బాధ్యతలు అప్పగించినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డికి, కడప పార్లమెంట్ సభ్యులు వైయస్ అవినాష్ రెడికి, వైయస్ భాస్కర్ రెడ్డికి,వైయస్ మనోహర్ రెడ్డి కి హృదయపూర్వక ధన్యవాదములు తెలిపారు.

## రాజంపేట వైసీపీ అభ్యర్థిని కలిసిన చింతరాజు పల్లె వాసులు



ఒంటిమిట్ట, మేజర్‌న్యూస్ : జరగబోయే 2024 శాసనసభ ఎన్నికలకు రాజంపేట నియోజకవర్గం నుంచి వైయస్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేయుచున్న ఆకేపాటి అమర్నాథ్ రెడ్డిని గురువారం ఉదయం ఒంటిమిట్ట మం డలం చింత రాజు పల్లి గ్రామానికి చెందిన వైసీపీ కార్యకర్త రాజమోహన్ నాయుడు ఆధ్వర్యంలో పత్రపల్లె గ్రామస్తులు మర్యాదపూర్వకంగా ఆయన నివాసానికి వెళ్లి పుష్పగుచ్చములతో శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సంద ర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ నిర్వహించబోయే శాసనసభ ఎన్నికల్లో తన కోసం పనిచేస్తామని రాజంపేట నియోజకవర్గ వైసిపి ఎమ్మెల్యేగా గెలిపించుకు ంని తీరుతామని వాగ్దానం చేశారు. ఈ కార్యక్రమంలో భద్రయ్య, మధు, నాగయ్య, నడిపయ్య, కదిరయ్య, శ్రీరాములు, ప్రసాద్, చిన్నయ్య, చైతన్య, జయచంద్ర, రాజశేఖర్, కార్తీక్, చిన్నయ్య తదితరులు ఉన్నారు.

## విద్యార్థులు చదువు పట్ల జాగ్రత్త వహించండి



సిద్దవటం మేజర్‌న్యూస్ :సిద్దవటం మండలం ఎస్ రాజంపేట, జ్యోతి, గొల్లపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను మండల విద్యాశాఖ అధికారి శంకర య్య గురువారం ఆకస్మిక తనిఖీ చేసి విద్యార్థుల హాజరు పట్టిక, మెనూ రిజిస్టర్లు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విధి నిర్వహణలో భాగంగా ప్రతి ఒక్కరూ సమయపాలన దిశగా హాజరుకావాలని, విద్యార్థులకు అందిస్తున్న జగనన్న గోరుముద్ద నాణ్యత లోపం ఉంటే కఠిన మైన చర్యలు తప్పవని ఆయన అన్నారు. విద్యార్థులకు అందిస్తున్న విద్యా బోధనలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు ప్రతి ఒక్కరు కూడా క్రమశిక్షణతో మెలగాలని ఆయన తెలియజేశారు.

## తెదేపా రెండో జాబితా విడుదలతో పార్టీ శ్రేణుల్లో నూతనోత్సాహం

### రాజంపేట పార్లమెంట్ అధికారి ప్రతినిధి ఆర్.జె.వెంకటేష్



మదనపల్లె, మేజర్‌న్యూస్ : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు 34 అసెంబ్లీ స్థానాలకు అభ్యర్థులను నిర్ణయిస్తూ జాబితాను విడుదల చేయడంతో పార్టీ శ్రేణుల్లో జోష్ మొదలైందని టిడిపి రాజంపేట పార్లమెంట్ అధికారి ప్రతినిధి ఆర్.జె.వెంకటేష్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా గురువారం నిమ్మనపల్లి సర్కిల్ నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైకాపా విముక్త ఏపీనే లక్ష్యంగా టిడిపి – జనసేన – బిజెపి కూటమిగా ఏర్పడ్డాయన్నారు.సీట్ల సర్దుబాటు దృష్ట్యా కొన్నిచోట్ల ఆశావహులకు టికెట్లు దక్కకపోయి ఉండవచ్చునని,అంతమాత్రాన పార్టీలో ప్రాధాన్యత తగ్గిపోదన్నారు.పార్టీ బలోపేతానికి కష్టపడిన ప్రతి ఒక్కరికి తగిన గుర్తింపు లభిస్తుందన్నారు.అంతర్గత విభేదాలను పక్కన పెట్టి కూటమి అభ్యర్థుల విజయానికి మూడు పార్టీల నాయకులు కలిసికట్టుగా పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఇక మదనపల్లి ఉమ్మడి అభ్యర్థిగా షాజహాన్ బాషా, పుంగనూరు అభ్యర్థిగా చల్లా రామచంద్రారెడ్డి,చంద్రగిరి అభ్యర్థిగా పులిపర్తి నానిలను నియమించడం హర్షణీమన్నారు.త్వరలో జరగబోవు శాసనసభ ఎన్నికల్లో వీరితోపాటు రాష్ట్రవ్యాప్తంగా ఉమ్మడి అభ్యర్థులు అఖండ మెజారిటీ తో విజయం సాధిస్తారని, తద్వారా ఏపీలో ఉమ్మడి ప్రభుత్వం ఏర్పాటు ఖాయ మని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

## పదవ తరగతి విద్యార్థులకు పరీక్షా సామాగ్రి పంపిణీ



పోరుమామిళ్ళ, మేజర్‌న్యూస్ : పోరుమామిళ్ల మండలం టేకూరుపేట గ్రామపంచాయతీ పరిధిలోని టేకూరుపేటలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రిని పంపిణీ చేయడం జరిగింది. ఈనెల 18వ తేదీన జరగబోవు 10వ తరగతి పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు ప్రధానోపాధ్యాయుడు రమణయ్య మరియు పోరుమామిళ్ల రీజ యన్ ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో అట్టలు, పెన్నులు విద్యార్థులకు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాసులరెడ్డి, రామ భూపాలరెడ్డి, .అబ్దులహుస్సేన్ . సుబ్బిరెడ్డి, రామచంద్రారెడ్డి, . గఫ్ఫార్, జా ఫర్, కరీముల్లా, ప్రసాద్, శేషారెడ్డి, ఆనందు,చంద్రహాసరెడ్డి గురయ్య, రామ సుబ్బయ్య, సుబ్బన్న, శ్రీను, బాలయ్య, రఘురామిరెడ్డి పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలోనే కాంగ్రెస్ ఉక్కు పరిరక్షణ

### పులివెందుల నియోజకవర్గం ఇన్‌చార్జ్ వేలూరు శ్రీనివాస్ రెడ్డి




పులివెందుల మేజర్‌న్యూస్ : తెలుగు ప్రజల బలిదానాలకు ప్రతీకగా నిలిచిన విశాఖ ఉకు కర్మాగారం ప్రైవేటీకరణను అడ్డుకునే శక్తి కాంగ్రెస్ పార్టీకి మాత్రమే ఉందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి, పులివెందుల నియోజకవర్గం ఇంచార్జ్ వేలూరు శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల మాట్లాడుతూ విశాఖ ఉకు కర్మాగారాన్ని సాధించుకునేందుకు తెలుగు ప్రజలు చేసిన పోరాటం చరిత్రలో నిలిచి పోయిందని చెప్పారు. ఇప్పుడు ఆ కర్మాగార పరిరక్షణ ఉద్యమాన్ని కూడా అదే స్థాయిలో నిలబెడతామని భరోసా ఇచ్చారు. ఏపీ ఆస్తులను కేంద్రం యథేచ్ఛగా కొల్లగొడుతుంటే వైసీపీ, టీడీపీ నోరు మెదపడం లేదని, ఆ రెండు పార్టీలు పరస్పరం పోటీపడుతూ మోదీ సర్కారుకు సాగిలపడుతున్నాయని ఎద్దేవా చేశారు. కేంద్రం నిరంకుశ విధానాలను ఎదిరించడంలో రాహుల్ గాంధీ ఆంధ్రప్రదేశ్ పీసీసీ ప్రెసిడెంట్ వైయస్ షర్మిలారెడ్డి యావత్తు దేశానికే ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. లక్షల కోట్ల ఆస్తులున్న విశాఖ స్టీల్ ప్లాంట్‌ను దకించుకొని నష్టాల నుంచి గట్టెక్కాలని టాటా స్టీల్స్ సంస్థ చూస్తున్నదని, మరోవైపు తప్పుడు లెకలతో అడ్డంగా దొరికిపోయిన అదానీ గ్రూప్ కూడా దొడ్డిదారిన వైజాగ్ స్టీల్ ప్లాంట్‌ను లాకోవాలని చూస్తున్నదని ధ్వజమెత్తారు. పక్కా సమాచారంతోనే ఈ వ్యాఖ్యలు చేస్తున్నామని, నిర్దిష్ట ప్రణాళికతో ఈ అరాచకానికి అడ్డుకట్ట వేస్తామని స్పష్టం చేశారు. జిల్లాకాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ కార్యదర్శి వెంగల్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ మైనార్టీ విభాగం జిల్లా కార్యదర్శి నూర్ భాషా కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటి స్థలాల రిజిస్ట్రేషన్ పత్రాలు పంపిణీ



వేముల, మేజర్‌న్యూస్: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలతో రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా ఇంటి స్థలాలు రిజిస్ట్రేషన్ కార్యక్రమాన్ని చేపట్టింది, ఈ కార్యక్రమంలో భాగంగా గురువారం ఉదయం వేముల మండలంలోని స్థానిక వేముల టీటీడీ కల్యాణ మండపం వద్ద వేముల గ్రామ పంచాయతీ పరిధిలోని 64 మంది లబ్ధిదారులకు రిజిస్ట్రేషన్ పత్రలను, ముఖ్యమంత్రి బామ్మర్ది ప్రముఖ వైద్యులు ఇసి దినేష్ రెడ్డి, పాడ ఓఎస్డి అనిల్ కుమార్ రెడ్డి ఐఏఎస్,వేముల మండల కన్వీనర్ నాగేళ్ళ సాంబ శివ రెడ్డి,వేముల జెడ్పీటీసీ కొకటం వెంకట బయపు రెడ్డి,వేముల ఎంపీపీ చల్లా గంగాదేవి వెంకట నారాయణ,జిల్లా గ్రంథాలయ ఛైర్మెన్,మండల పరిశీలకులు లింగాల రామ లింగారెడ్డి(వేల్పుల రాము),వేముల సర్పంచ్ సాకే రామంజనమ్మ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఇంటి స్థలాల రిజిస్ట్రేషన్ ఉచితంగా లబ్ధిదారుల పేరు మీద చేపిస్తున్నారని,రిజిస్ట్రేషన్ కోసం ఒక్కొక్క లబ్ధిదారునికి 7000 ఖర్చయ్యేదని కానీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఉచితం గా అక్క చెళ్ళమ్మల పేరు మీద ఇంటి స్థలాలను రిజిస్ట్రేషన్ చేపిస్తున్నరు అని అన్నారు.రిజిస్ట్రేషన్ చేపించుకున్న ఇంటి స్థలం పై అక్క చెల్లెమ్మ లు పూర్తి హక్కులు పొంది 10 సంవత్సరాల తర్వాత వారు ఆ ఇంటిని ఆ ఇంటి స్థలాన్ని అమ్ముకునే హక్కు ను కల్పించడం జరిగింది అన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి నిత్యం ప్రజలకోసం ఆలోచిస్తారు అని ఆయన పేద బడుగు బలహీన వర్గాలకు ఆశాజ్యోతి ని వారన్నారు. అక్క చెల్లెమ్మలు అందరూ జగనన్న ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలును ఉపయోగించు కోవాలని తెలిపారు.అనంతరం 64 మంది లబ్ధిదారులకు ఇంటి రిజిస్ట్రేషన్ పత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి రాజారెడ్డి,మాజీ ఎంపీటీసీ మల్‌రెడ్డి, ఎంపీటీసీ రామచంద్ర రెడ్డి,చప్పిడి విజయ భాస్కర్ రెడ్డి,కో ఆప్షన్ సభ్యులు మండి మాపీరా,కాంట్రాక్టర్ ప్రవీణ్ కుమార్ రెడ్డి, వోక్స్ బోర్డ్ సభ్యులు గౌస్ పీర, నగాప్ప,మున్నీర్,డీలర్ గంగిరెడ్డి,శివారెడ్డి,గంగాధర్ యాదవ్,వి అర్ ఓ శివ శంకర్,ఆసియా,పేర్ల బ్రహ్మం,నారాయణ స్వామి నాయకులు లబ్దిదారులు కార్యకర్తలు ఉన్నారు.

# రెండో జాబితాలో ముగ్గురికి చోటు

(మొదటి పేజీ తరువాయి)





కమలాపురం నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ పుత్తా నరసింహారెడ్డి కుమారుడు పుత్తా చైతన్య రెడ్డికి టిడిపి టికెట్ దక్కింది. గతంలో అనుకున్న విధంగానే తం డ్రికి కాకుండా తనయునికి టికెట్ కేటాయించారు. యువకులకు ప్రాధాన్యం యువకులకు ప్రాధాన్యం ఇవ్వాలని ఉద్దేశంతో చైతన్య రెడ్డికి టికెట్ కేటాయించడం జరిగింది. పుత్త నరసింహారెడ్డి కి టికెట్ కేటాయించిన ఆయన తనయుడు చైతన్య రెడ్డికి కేటాయించిన బలాబలాలలో ఎటువంటి మార్పు ఉండదని టిడిపి శ్రేణులు తెలియజేస్తున్నాయి. అలాగే నారా లోకేష్ మార్కుతో యువనాయకత్వానికి పెద్దపీట వేయాలని ఉద్దేశంతో ఈ ఎంపిక జరిగి జరిగి ఉండవచ్చని పలువురు చర్చించుకుంటున్నారు. ఈసారి మాత్రం కమలాపురంలో హోరాహోరి తప్పదు.

**ప్రొద్దుటూరులో వరద రాజకీయం..**

సెకండ్ ముంబై గా పేరు పొందిన ప్రొద్దుటూరులో 2024 ఎన్నికల్లో పోటీ చేసే టిడిపి అభ్యర్థిగా నంద్యాల వరదరాజు రెడ్డిని చంద్రబాబు ప్రకటించడంతో టిడిపి శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నాయి. గత కొద్దిరోజులుగా ప్రొద్దుటూరు టికెట్ విషయంలో ప్రవీణ్ రెడ్డికి, వరదరాజు రెడ్డికి మధ్య తీవ్ర పోటీ నెలకొనడం, గురువారం ప్రకటించిన అభ్యర్థుల జాబితాలో వరదరాజుల రెడ్డి ప్రొద్దుటూరు అభ్యర్థిగా ప్రకటించడంతో ఉత్కంఠకు తెరబడింది. అయితే రాబోయే ఎన్నికల్లో వరదరాజుల రెడ్డి టిడిపి అభ్యర్థి అయితే ప్రొద్దుటూరు రాజకీయం రసవత్తరంగా మారే అవకాశాలు ఉన్నాయని ప్రజలు చర్చించుకుంటున్నారు. టిడిపి ప్రకటించిన ప్రొద్దుటూరు అభ్యర్థి విషయంలో ఇది మంచి నిర్ణయమని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. మరి చూడాలి ఇప్పటికే అనేకసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన వరదరాజులు రెడ్డి మరోసారి అసెంబ్లీలో అడుగు పెడతారెమో.

**మదనపల్లిలో మైనార్టీ వైపే మొగ్గు..**

అన్నమయ్య జిల్లా మదనపల్లిలో మైనార్టీ వైపే టిడిపి మొగ్గుచూపింది. మాజీ ఎమ్మెల్యే షాజహాన్ భాషకు టికెట్ కేటాయించింది. ప్రస్తుతం వైసీపీ అభ్యర్థి కూడా మైనార్టీ ఏ కావడంతో టిడిపి అభ్యర్థి కూడా మైనార్టీని రంగంలోకి దించితే మైనార్టీ ఓట్లు చీలి టిడిపి గెలిచే అవకాశాలు ఉంటాయనే అంచనాలతో మైనార్టీ అభ్యర్థిని రంగంలోకి దించారు. షాజహాన్ భాషకు మదనపల్లి మైనార్టీలలో మంచి పేరు ఉంది. దీనికి తోడు మదనపల్లిని జిల్లా కేంద్రం చేస్తామంటూ టిడిపి ప్రకటించడంతో ప్రస్తుతం టిడిపి అభ్యర్థి షాజహాన్ భాషకు గెలుపు అవకాశాలు మెండుగా ఉన్నాయని, సర్వేల ప్రకారం అంచనా వేస్తూ అభ్యర్థిత్వాన్ని అందించారని టిడిపి నాయకులతో పాటు ప్రజలు చర్చించుకుంటున్నారు. మరి చూడాలి మొదట,రెండో విడత అభ్యర్థుల్లో ఎంతమంది విజయం సాధిస్తారో..

## గడపగడపకు మన ప్రభుత్వం



పులివెందుల రూరల్, మేజర్‌న్యూస్: పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని రాజీవ్ నగర్ కాలనీ నందు వైకాపా నాయకులు కుళ్లాయప్ప ఆధ్వర్యంలో గడపగడపకి మన ప్రభుత్వం కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా గడప గడపకు వెళ్లి ప్రభుత్వం చేసిన కార్యక్రమాలు అభివృద్ధి పనులు ఇంటి ఇంటికి వెళ్ళి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు సూరి రాజీవ్ నగర్ కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటి ప్రచారంలో టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సతీమణి



చిన్నమండెం, మేజర్‌న్యూస్ : చిన్నమండెం మండలంలోని కొత్తపల్లె గ్రామపంచాయతీలో గురువారం రాయచోటి ఎమ్మెల్యే అభ్యర్థి మండపల్లి రాంప్రసాద్ రెడ్డి సతీమణి శ్రీమతి హరిత రెడ్డి గారు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఉదయం మల్లూరు అమ్మ గుడికి వెళ్లి అమ్మవారిని దర్శించుకుని అనంతరం గ్రామంలోని కొత్తపల్లిలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు ఈ ప్రచారంలో హరిత రెడ్డి గారికి గ్రామస్తులు ఘనంగా స్వాగతం పలికారు ఈ కార్యక్రమంలో ఇంటింటా తిరుగుతూ ఆమె ఎమ్మెల్యే అభ్యర్థి అయినటువంటి రాంప్రసాద్ రెడ్డి గారికి ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రతి ఒక్కరిని అభ్యర్థించారు ఆమెకు కొత్తపల్లి నేరెళ్ల వంక బంగారు ఆండ్లపల్లి శ్రీరామ్ నగర్ కాలనీ రోడ్లో కురవపల్లి దీన్ని మీద పల్లె బండ కాడ కురవపల్లి చెరువు ముందర కురవపల్లి పాత గొట్టం వాండ్లపల్లి శ్రీనివాసపురం గరుగుపల్లె గ్రామస్తులు బ్రహ్మరథం పట్టి వారికి హారతులు ఇచ్చి బాణాసంచాలు పేల్చి ఘనంగా స్వాగతం పలికారు ఈ ఇంటింటి ప్రచారంలో భాగంగా ఎమ్మెల్యే అభ్యర్థి మండపల్లి రాంప్రసాద్ రెడ్డి అక్కలు శ్రీలతమ్మ శ్రీవిద్య ఈ ప్రచారంలో పాల్గొని ముగ్గురు కలిసి గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్లి ఎమ్మెల్యే మరియు ఎంపీ టిడిపి అభ్యర్థులను సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు వీరి వెంట మండలంలోని టిడిపి అభిమానులు కార్యకర్తలు తెలుగుదేశం జెండా పట్టి వారి వెంట అత్యధిక సంఖ్యలో పాల్గొని ఈ ఇంటింటి ప్రచారం జయప్రదం చేశారు.

## అభివృద్ధిని గెలిపించండి

### ఎన్నికల ప్రచారంలో వైసిపి నాయకుడు ఆదిత్య రెడ్డి



బద్వేలుఅర్బన్, మేజర్‌న్యూస్:బేస్తవారము బద్వేలు నియోజకవర్గం బద్వేలు మండలం చింతపుతాయ పల్లె గ్రామంలో డి.సి.గోవిందరెడ్డి ఆధ్వర్యంలో బద్వేలు యువ నాయకుడు దేవసాని ఆదిత్యరెడ్డి గారు, మున్సిపల్ చైర్మన్ రాజగోపాల్ రెడ్డి ఎంపీపీ రామసుబ్బారెడ్డి గారు ప్రజా దీవెన కార్యక్రమం భాగంగా ప్రతి గడప గడపకూ వెళ్లి ప్రతి ఒక్కరిని మర్యాదపూర్వకంగా కలిసి వారి అమూల్యమైన ఓటును ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి బద్వేలు నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి సుధమ్మను గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో బద్వేలు వైసిపి యువనాయకుడు నాయకులు దేవసాని ఆదిత్య రెడ్డి మాట్లాడు మన ప్రియతమ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి నవరత్నాల ద్వారా అమ్మఒడి,ఆరోగ్యశ్రీ, వైయస్సార్ విద్యా కానుక, వసతి దీవెన,వైయస్సార్ ఆసరా,చేయూత, వైయస్సార్ కళ్యాణమస్తు, వైయస్సార్ పెన్షన్ కానుక, ఇళ్ల పట్టాలు వంటి పథకాలు అమలుచేసి మహిళా సాధికారతకు కృషి చేస్తున్నారు.అలాగే ఇంటి దగ్గరకే సంక్షేమ పథకాలు అందేలా సచివాలయ, వాలంటీర్ వ్యవస్థను ఏర్పాటుచేశారు.దీనివల్ల లంచాలకు తావు లేకుండా గంటల తరబడి కార్యాలయాల చుట్టూ తిరిగే అవసరం లేకుండా పోయింది. ఇలాగే మరో 25 ఏళ్లు నాణ్యమైన విద్యను అందిస్తే పేదరికాన్ని నిర్మూలించవచ్చు.జగనన్న అనుక్షణం మహిళల అభ్యున్నతి,నాణ్యమైన విద్య అందిస్తున్నారు. ఇటు అభివృద్ధి అటు సంక్షేమం కొనసాగాలాన్నా.. రాబోయే ఎన్నికల్లో మీరంతా ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సుధమ్మను ఎంపీ అభ్యర్థి వైయస్.అవినాష్ రెడ్డి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పోల్ రెడ్డి,చెన్న కృష్ణారెడ్డి, నారాయణరెడ్డి, సింగనమల వెంకటేశ్వర్లు, ఓబుల్ రెడ్డి,బాబు,స్వచ్ఛ ఆంధ్ర డైరెక్టర్ కేశవరెడ్డి,రమేష్ బాబు, జిల్లా విభజన విభాగ అధ్యక్షులు నాగిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి, జిల్లా విద్యార్థి విభాగ ఉపాధ్యక్షులు చాపాటి సాయినారాయణరెడ్డి, సుధాకరరెడ్డి,వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# యల్లటూరు శ్రీనివాస రాజు ఆధ్వర్యంలో జనసేన ఆవిర్భావ దినోత్సవ సంబరాలు

## సమ సమాజ స్థాపనకై సమర శంఖారావం పూరించిన జనసేన పార్టీ

## రాజంపేట టికెట్ జనసేనకు కేటాయించాలి

రాజంపేట మేజర్‌న్యూస్ : రాజంపేట పట్టణం జనసేన పార్టీ కార్యాలయం (యల్లటూరు భవన్)నందు గురువారం జనసేన పార్టీ 11వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రాజంపేట నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు యల్లటూరు శ్రీనివాస రాజు ఆధ్వర్యంలో సంబరాలు అంబరాన్ని అంటాయి. పెద్దసంఖ్యలో జనసేన నాయకులు , జనసైనికుల సమక్షంలో జెండా ఆవిష్కరించి స్వీట్లు పంచి పెట్టారు. ఈ సందర్భంగా యల్లటూరు శ్రీనివాస రాజు మాట్లాడుతూ మా ప్రియతమా నేత పవన్ కళ్యాణ్ ఆశయాలకు అనుగుణంగా వెళ్తూ జనసైనికులకు, జనసేన నాయకులకు, వీరమహిళలకు జనసేన పార్టీ 11వ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసారు. సర్వ జన హితం , సదా ప్రజా పక్షం , సమ సమాజ స్థాపనకై , పూరించిన సమర శంఖం జనసేన పార్టీ ప్రస్థానం అని తెలుపుతూ నవశకానికి మనదైన ముద్ర వేస్తూ, సుపరిపాలనే ధ్యేయంగా రాజంపేట నియోజకవర్గ అభివృద్ధి కొరకు, ప్రజాశ్రేయస్సు కోసం జరగబోయే రేపటి ఎన్నికల తుదిపోరులో గెలుపు బాటకై రెట్టించిన ఉత్సాహంతో ముందుకు వెళదామని ఆయన పిలుపునిచ్చారు.రాజంపేటలో జనసేనకు టికెట్ కేటాయిస్తే రాజంపేటను అత్యధిక మెజారిటీతో గెలిపించి మా నేతకు బహూకరిస్తామన్నారు. ఈ కార్యక్రమం లో రాజంపేట జనసేన నాయకులు మాజీ జెడ్పీటీసి యల్లటూరు శివరామరాజు, మాజీ సర్పంచ్ సమ్మెట శివప్రసాద్, నాసర్ ఖాన్, భీమినేని రమేష్, పత్తి నారాయణ, కటారు బాబు, రాజేష్ వర్మ, ఆకుల చలపతి,



నారదాసు రామచంద్ర, కుళాయప్ప,మౌల, కోళాటం హరికృష్ణ, బండ్ల నాగరాజ, నంద్యాల హరి, ఏనుగుల మల్లి, గాజుల మల్లికార్జున, ముత్యాల చలపతి, పూల మురళి, నామాల శంకర, కోళాటం నరసింహ, భారతాల ప్రశాంత్, తిప్పాయపల్లె ప్రశాంత్, వెంకటసుబ్బయ్య, మల్లికార్జున, సుధాకర్, శ్రీకాంత్, మహేష్, నాని, గణి, వంశీ, చంద్రశేఖర్, బాలాజి, శ్రీను, సాయి రాజు, మురళి, విష్ణు, కార్తిక్, పెంచలయ్య, హరిబాబు, క్రిష్ణయ్య తదితరులు పాల్గొన్నారు

# గ్రామ కంఠం భూముల కబ్జాలు అడ్డుకోవాలి

పెనగలూర్ మేజర్‌న్యూస్: గ్రామ కంఠం భూములను కబ్జా చేస్తున్న వారిపై చర్యలు తీసుకొని ప్రభుత్వ భూములను కాపాడాలని సిపిఐ నాయకులు డిమాండ్ చేశారు. గురువారం పెనగలూరు మండలం సింగారెడ్డి పల్లి గ్రామంలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ పెనగలూరు మండల కార్యదర్శి గానుగ పంట ఆదినారాయణ ఆధ్వర్యంలో కబ్జాకు గురైన గ్రామకంఠం భూమిని పరిశీలించడం జరిగినది. ఈ సందర్భంగా సిపిఐ రైల్వే కోడూరు నియోజకవర్గం కార్యదర్శి జ్యోతి చిన్నయ్య మాట్లాడుతూ సింగారెడ్డి పల్లి గ్రామపంచాయతీ రెవెన్యూ సర్వేనెంబర్ 706లో విస్తీర్ణం 5 ఎకరాల 50 సెంట్లు గ్రామ కంఠం భూమి ఉన్నదనీ ,సదరు భూమిలో 1 ఎకరా శ్రీరామదాసు రఘురామయ్య భార్య సుజాత అనుభవంలో ఉండి భూమి చుట్టూ ముళ్ళ తంతి తీసుకుని ఉండగా, అ భూమిని భోగాబత్తిన ఉమా శంకర్ అనే వ్యక్తి రాజంపేట నుండి రౌడీలను తీసుకువచ్చి దౌర్జన్యంగా మామిడి చెట్ల నరికించాడని, ఇలా మండలంలో ఎంతోమందిని భయపడుతూ వాళ్ళ భూములను కబ్జా చేస్తున్నాడని అన్నారు. వైఎస్ఆర్సిపి నాయకులను అడ్డుపెట్టుకుని మండలంలో పేదవారు భూములను ఎక్కడున్నా కూడా రౌడీలతో వచ్చి కబ్జా చేస్తున్న కూడా రెవెన్యూ యంత్రాంగం ముడుపుల కోసం కక్కుర్తి పడి కబ్జాదారులకు సపోర్ట్ చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మండలంలో ఉమాశంకర్ కు తొత్తుగా వ్యవహరించిన మండల తాసిల్దార్ శ్రీధర్ బాబు అండతో రాత్రికి రాత్రి రెవెన్యూ రికార్డులు



మార్చి మండలంలో దళితులు, పేదవారు భూములను కబ్జాలు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటువంటి అవినీతి తాహసిల్దార్ పై వెంటనే జిల్లా కలెక్టర్ విచారణ జరిపి శంకర పై చర్యలు తీసుకోవాలని, అలాగే అప్పటి తాహ సిల్దార్ శ్రీధర్ రావు ను వెంటనే సస్పెండ్ చెయ్యాలని లేని పక్షంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం దగ్గర ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల సహాయ కార్యదర్శి వీరి లక్ష్మీనారాయణ, మండల కార్యవర్గ సభ్యుడు రేవూరి శంకరయ్య గ్రామస్తులు పాల్గొన్నారు.

# వైసిపి, టిడిపి పథకాల కన్న-ఇందిరమ్మ అభయ హస్తం మిన్న

### డిసిసి మైనార్టీ అధ్యక్షుడు ఆడిటర్ మన్సూర్ అలీఖాన్

చిన్నమండెం, మేజర్‌న్యూస్: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక పాలనలో నిత్య వసర సరుకులు, పెట్రోల్, డీజిల్, విద్యుత్ బిల్లులు, ఆర్టీసీ చార్జీలు, వంటగ్యాస్ ధరలు పెరిగి సామాన్య ప్రజలు బతకాలంటే కష్టంగా ఉన్న ఈ రోజుల్లో జాతీయ కాంగ్రెస్ పార్టీ పేదలకు, మహిళల కోసం ఇందిరమ్మ అభయం పథకం తీసుకురావడం మహిళల జరిగిందని, ఇది మహిళలకు బంగారు వరమని, అదృష్టమని డిసిసి మైనార్టీ అధ్యక్షుడు ఆడిటర్ మన్సూర్ అలీ ఖాన్ అన్నారు. గురువారం రాయచోటి మున్సిపాలిటీ పరిధిలోని కొత్తపల్లి మహమ్మద్ పుర వీధిలో పలు మహిళలతో కలిసి ఇందిరమ్మ అభయం పథకం గురించి వివరించి వారి ఓటర్ కార్డులను అభయం పథకం యాప్ నందు ఆయనే స్వయానా నమోదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జరిగే ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఈ పథకం ద్వారా ప్రతినిరు పేద కుటుంబానికి నెలనెలా ప్రభుత్వం రూ. 5000/- ఆర్థిక సాయం అంది స్తుందని ఆయన తెలియజేశారు. ఏడాదికి 60 వేల రూపాయలు. 5 సంవత్సరాలకు 3,00000 రూపాయల లబ్ది కుటుంబానికి అందుతుందని అన్నారు. నేరుగా మహిళల ఖాతాలోకి డబ్బు జమ అవుతుంది. ఏ పేద కుటుంబం కూడా ఆర్థిక ఇబ్బందులకు కాంగ్రెస్ పార్టీ ఈ పథకాన్ని ప్రకటించిందన్నారు.

# వికలాంగులకు పట్టాలు ఇచ్చారు చూపించడం మరిచారు

చిట్వేలి మేజర్ న్యూస్ : అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం చిట్వేలు తాసిల్దార్ కార్యాలయ ఉద్యోగస్తులా పనితీరుపై తీవ్రస్థాయిలో విమర్శలు వస్తున్నాయి .స్పందనలో ఇచ్చే సమస్యలకు కూడా సరైన పరిష్కారం చూపడం లేదని మేము తలుచుకుంటేనే ఏ పనైనా ఇక్కడ జరుగుతుందన్న రీతిలో వారు వ్యవహరించడం జరుగుతుందని మండల ప్రజలు చర్చించుకుంటున్నారు 2007వ సంవత్సరంలో స్వామి కొండయ్య తాసిల్దార్‌గా ఉండగా పట్టాలు మంజూరు చేశారని అప్పటినుండి ఆ పట్టాలు పట్టుకుని తమ అనేకసార్లు ఆఫీసు చుట్టూ తిరిగామని చిట్వేలు తాసిల్దార్ కార్యాలయ సిబ్బంది తమను వేధిస్తున్నారని పట్టాలు చూపించడం లేదని వారు వాపోయారు. భాకరాపురం పంచాయతీ గట్టుమీద పల్లి గ్రామంలో సర్వేనెంబర్ 69 లో మాకు పట్టాలు చూపించారని ఈరోజు కార్యాలయ సిబ్బందిని అడగగా తమ పట్టాలు రద్దు చేశామని మాకు నోటీసులు ఇవ్వకుండా రద్దు చేయడం ఎంతవరకు న్యాయమని వికలాంగులు వాపోయారు. అసలే సమాజంలో చిన్నచూపు చూస్తున్న తమను ఇలా అధికారులు వేధించడం ఏమిటని వాపోయారు. అధికారులు ఎలాంటి ప్రలోభాలకు లొంగుతున్నారు తెలియదు కానీ వికలాంగులైన మాతో ఇలా ఆఫీసులో పనులు చేయకుండా తిప్పడం న్యాయమా అని వాపోయారు. ఉన్నతాధి కారులైన మాపైన కరుణ చూపి 2007లో మాకు ఎంతమందికైతే పట్టాలు ఇచ్చారో వారందరికీ పట్టాలు చూపించిన తర్వాత మిగతా భూములు పంపిణీ చేయాలని వారు డిమాండ్ చేశారు.

# బద్వేలులో మెగా జాబ్ మేళా

### ఉద్యోగాల కల్పన లక్ష్యమే మెగా జాబ్ మేళా యువనేత రితీష్ రెడ్డి





బద్వేలు, మేజర్‌న్యూస్: భారతదేశం వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థ. అలాంటి వ్యవస్థలో ప్రభుత్వాలు నిరుద్యోగులకు విస్తృతమైన నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు రూపొందించడం ద్వారా ఉద్యోగాల కల్పన సాధ్యపడి దేశాభివృద్ధి జరుగు తుందని బిజివేముల వీరారెడ్డి విద్యా సంస్థల కరస్పాండెంట్, బద్వేలు నియోజక వర్గ తెలుగు దేశంపార్టీ యువనాయకులు రితేష్ కుమార్ రెడ్డి తెలిపారు. బద్వేల్ పట్టణంలో శ్రీ బిజివేముల వీరెడ్డి విద్యా సంస్థల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా జాబ్ మేళాలో విశేష స్పందన లభించింది, నియోజకవర్గమే కాక జిల్లా నలుమూలల నుండి నిరుద్యోగులు ఉద్యోగాలు పొందడానికి ఈ జాబ్ మేళాలో పాల్గొన్నారు,ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంతో రితేష్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ గడిచిన ఐదేళ్లలో ఏడాదికొక జాబ్ క్యాలండర్ ప్రకటిస్తామని వాగ్దానం చేసిన ప్రభుత్వం ఆమాట మరచిపోయిందని తెలిపారు,అత్యధికంగా రాష్ట్రవ్యాప్తంగా ఉపాధి అవకాశాలు లేక యువత నిర్వీర్యంఅయి పోయిందని పేర్కొన్నారు. ఇతర రాష్ట్రాలకు వలస వెళ్ళే పరిస్థితి కల్పించారని తెలపారు. ఈ జాబ్ మేళాకు హైదరాబాద్, బెంగళూరు, చెన్నై నుంచి 40కిపైగా బహుళ జాతి కంపెనీలు రావడం జరిగింది. 2000 మందికి పైగా హాజరైన ఈ జాబ్ మేళాలో సరైన విద్యార్హతలు కలిగిన 590 మందికి నియామక పత్రాలు అందించడం ఒరిగింది. ఈ మెగా జాబ్ మేళాలో బిజివేముల వీరారెడ్డి విద్యాసంస్థల కరెస్పాండెంట్ , నియోజకవర్గ యువనేత రితేష్ రెడ్డి,డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.వెంకటసుబ్బారెడ్డి,డీన్ డాక్టర్ బి.రామలక్ష్మిరెడ్డి కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి ఇండస్థలాలు ఇవ్వాలి కెవిపిఎస్




బద్వేలు, మేజర్‌న్యూస్: బద్వేలు పట్టణంలో ఉన్నటువంటి నిరుపేదలైన ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వారికి అర్హులైన వారికి తక్షణమే ఇండ్లు స్థలాలు ఇవ్వాలని కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం కెవిపిఎస్ బద్వేలు పట్టణ అధ్యక్ష కార్యదర్శులు సగిలి రాయప్ప ముడియం నరసింహులు తెలిపారు గురువారం స్థానిక సుందరయ్య భవనం నందు కెవిపిఎస్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఈసమావేశాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ బద్వేలు మున్సిపాలిటీ పరిధిలోని బాడుగ ఇళ్లల్లో నివాసం ఉంటున్న పేదలు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని గత రెండు నెలల కిందట వివిధ సచివాలయాలలో అర్జీలు ఇవ్వడం జరిగింది అలాగే ఆర్డీవో గారికి ఎమ్మార్వో కు వినతి పత్రాలు ఇవ్వడం కూడా జరిగిందన్నారు కానీ ఇంతవరకు రెవెన్యూ అధికారులు వెరిఫికేషన్ చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని వారు తెలిపారు పట్టణంలో ప్రభుత్వ భూములు బడా పెట్టుబడిదారులు ఆక్రమించుకొని లక్షలాది రూపాయలు సొమ్ము చేసుకుంటు న్నారని వారి పైన రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకోకపోవడం సిగ్గుచేటు అన్నారు ఇప్పటికైనా ప్రభుత్వ స్థలాలను రెవెన్యూ అధికారులు కాపాడి అర్హులైన ప్రతి ఒక్కరికి ఇంటి స్థలాలు ఇవ్వాలని వారు కోరారు లేనిపక్షంలో కెవిపిఎస్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పేద ప్రజలను కలుపుకొని ప్రభుత్వ స్థలాలలో జెండాలు పాతి ప్రజలకు పంచుతామని వారు తెలియజేశారు.ఈ సమావేశంలో కెవిపిఎస్ నాయకులు శివ తదితరులు పాల్గొన్నారు

## వైసిపిని గద్దె దించడమే జనసేన లక్ష్యం

### ఘనంగా జనసేన పార్టీ 11వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



సిద్ధవటం, మేజర్ న్యూస్ : వైసీపీని గద్దె దింపడమే జనసేన పార్టీ లక్ష్యమని జనసైనికులు తెలియజేశారు. గురువారం సిద్ధవటం మండలం పెద్దపల్లి గ్రామపంచాయతీ భాకరాపేట కూడలిలో జనసేన పార్టీ 11వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా మండల జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి వెంకటరమణ ఆధ్వర్యంలో జన సైనికులు పెద్ద ఎత్తున పాల్గొని బాణాసంచా పేలుస్తూ వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు కొట్టే రాజేష్ మాట్లాడుతూ సీట్ల కోసం, పదవుల కోసం మా రాష్ట్ర నాయకులు ఎప్పుడు కూడా ఆలోచించే వ్యక్తి కాదని, కేవలం రాష్ట్ర అభివృద్ధి కోసం పొత్తులో భాగంగా వైసిపి పార్టీని గద్దె దించడానికి వ్యూహంలో భాగంగా నిర్ణయం తీసుకున్నారని, మాకు ఎన్ని సీట్లు ఇస్తే అధికార పార్టీకి నష్టమేంటని, మిమ్మల్ని గద్దె దించడానికి జనసేన, తెలుగుదేశం, బిజెపి ఉమ్మడి ప్రణాళికతో ప్రజల ముందుకు వెళ్తున్నారని తెలియజేశారు.మండల ప్రధాన కార్యదర్శి వెంకటరమణ మాట్లాడుతూ రాబోయే శాసనసభ ఎలక్షన్ లో పొత్తులో భాగంగా 21 అసెంబ్లీ సీట్లు గెలవడం ఖాయమని, పవన్ కళ్యాణ్ రాష్ట్ర అభివృద్ధి కోసం, ఎంతో కష్టపడుతున్నారని, తన సొంత నిధులతో రైతు కుటుంబాలను ఆదుకున్న ఏకైక వ్యక్తి పవన్ కళ్యాణ్ అని , రాష్ట్రంలో ఇసుక కొనాలంటే బంగారు కొన్నట్లు ఉందని, న్యాయస్థానాలు కూడా అధికార పార్టీకి బుద్ధి వచ్చేలా సరైన తీర్పులు ఇచ్చాయని, రాబోయే అసెంబ్లీ ఎలక్షన్లో జనసేన తెలుగుదేశం బిజెపి కూటమి విజయం తధ్యమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ కార్యకర్తలు, బీగాల సుబ్రమణ్యం,పసుపులేటి కళ్యాణ్, ఆవుల రాజా, షేక్ మహబూబ్ బాషా ( బాబి ) గన్ని, రవి, కుప్పాల సుబ్బయ్య, తదితర జనసేన తెలుగుదేశం కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలి

### మదనపల్లె డివైఈఓ శ్రీరామ్ పురుషోత్తం



మదనపల్లె,మేజర్న్యూస్ : మండలం,బసినికొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు గురువారం 10వ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం మరియు పాఠశాల వార్షికోత్సవం నిర్వహించడం జరిగింది.మొదట సర్వమత ప్రార్థనలతో కార్యక్రమం ప్రారంభించారు.విద్యార్థులు కొవ్వొత్తులను వెలిగించి ఓంపై అమర్చి ఉపాధ్యాయుల ఆశీర్వాదాలు అందుకున్నారు.ఈ కార్యక్రమానికి మదనపల్లె డివిజన్ ఉప విద్యాశాఖ అధికారి శ్రీరామ్ పురుషోత్తం ముఖ్య అతిథిగా విచ్చేశారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ విద్యార్థులు ప్రస్తుత ఆధునిక ప్రపంచంలో సృజనాత్మకంగా ఆలోచించి చక్కని అవగాహనతో పాఠ్యాంశాలను నేర్చుకుని పరీక్షలకు సన్నద్ధం కావాలని సూచించారు.పదవ తరగతి పరీక్షలు పగడ్బందీగా నిర్వహించడం జరుగుతుందని,విద్యార్థులు కష్టపడి చదివి స్వశక్తితో పరీక్షలు రాసి మంచి మార్కులతో ఉత్తీర్ణులు కావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు, ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయులు ఎం.భాస్కరన్,పరీక్షా కేంద్రంలో ఓఎంఆర్ షీట్ ఫిలప్ చేసే విధానం, పరీక్షలు చక్కగా రాయడానికి అనుసరించవలసిన ముఖ్యమైన సూచనలను సలహాలను విద్యార్థులకు అందించారు. వార్షికోత్సవ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా ఎస్టియు నాయకులు మధుసూదన్, బసినికొండ సర్పంచ్ వెంకటరమణ,ఉప సర్పంచ్ బావాజాన్,పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ గోవర్ధన్,పాఠశాల సిబ్బంది విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొని సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించారు.సాంస్కృతి కార్యక్రమాలు పాఠశాల పిడి శివశంకర్ ఆధ్వర్యంలో జరిగాయి.

## వైఎస్ఆర్ టీచర్స్ అసోసియేషన్‌కి ప్రభుత్వ గుర్తింపు ఇచ్చిన ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు



పులివెందుల అర్బన్, మేజర్న్యూస్ : వైయస్సార్ టీచర్స్ అసోసియేషన్ కి జీవో నెంబర్ 32.. ద్వారా ప్రభుత్వ గుర్తింపు ఇచ్చిన రాష్ట్ర ముఖ్య మంత్రి జగన్ మోహన్ రెడ్డి కి కడప జిల్లా నుండి జిల్లా, మండలకార్యవర్గ సభ్యులు అందరు హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియచేస్తున్నాము అని రాష్ట్ర ఉపాధ్యక్షులు సి కే వెంకట్ నాథ్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచదేశాలతో పోటీ పడే విధంగా విద్యా వ్యవస్థ ను మన ముఖ్య మంత్రి అభివృద్ధి పరచడం ఒక విప్లవత్మక మార్పు గా చెప్పవచ్చు.. కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వపాఠశాలల ను తీర్చి దిద్దిన ఘనత ముఖ్య మంత్రి జగన్ మోహన్ రెడ్డి కే దక్కుతుంది.. ప్రభుత్వం అందించే పథకాలు పేద విద్యార్థుల కు చేరే విధంగా మరియు ఉపాధ్యాయు ల సమస్య ల సాధన లో నిరంతరం నిర్విరామంగా వైఎస్ఆర్టిపి కృషి చేసిందన్నారు. విద్యా వ్యవస్థ పటిస్థత కు తమ సంఘం శక్తి వంచన లేకుండా పని చేసింది అని అందుకే తమ సంఘానికి అనతికాలం లోనే ప్రభుత్వ గుర్తింపు లభించింది అని దీనితో ఉపాధ్యాయ సమస్యల సాధనలో మరింత బాధ్యత పెరిగింది అని భవిష్యత్ లో ఉపాధ్యాయు ల సమస్య ల పరిష్కారం లో వైఎస్ఆర్టిపి కీలక పాత్ర పోషిస్తుంది అన్నారు సంఘం గుర్తింపు కొరకు అహర్నిశలు శ్రమించి న ఎమ్మెల్సీ కల్పలత మేడం కి మరియు ఎమ్మెల్సీ లు రామచంద్ర రెడ్డి, చంద్ర శేఖర్ రెడ్డి గారికి ప్రత్యేక ధన్యవాదములు.. అలాగే గుర్తింపు కోసం కృషి చేసిన రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి లు, రాష్ట్ర,జిల్లా, మండల కార్యవర్గం కు కృతజ్ఞతలు మరియు అభినందనలు తెలియజేశారు.

## కార్ల్ మార్క్స 142వ వర్ధంతి




బద్వేలు మేజర్న్యూస్: ప్రపంచ కార్మికులారా ఏకంకండి పోరాడితే పోయేదేమీ లేదు బానిస సంకెళ్లు తప్ప అని నినాదించిన క్లార్ మార్క్స 142వ వర్ధంతిని బద్వేల్ పట్టణంలోని స్థానిక సుందరయ్య భవనంలో ఘనంగా నిర్వహించి ఆయన చిత్రపటానికి పూలమాలయడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఎం పట్టణ నాయకులు ముడియం చిన్ని మాట్లాడుతూ ప్రపంచ కార్మిక వర్గానికి దిశా ఉద్దేశం చేసిన వ్యక్తి క్లార్ మార్క్స అని ప్రపంచవ్యాప్తంగా కార్మికులు పెట్టుబడిదారులు కలగలిపి చదివిన పుస్తకం దాస్ కాపిటల్ సామ్రాజవర దేశాలు ఆర్థికంగా అతలాకుతలం అవుతున్న నేపథ్యంలో దాస్ క్యాపిటల్ గ్రంధాన్ని చదివారని అందులో పెట్టుబడిదారి వర్గం ఎలా అంతమవుతుందో చదివి తద్వారా తమ అభివృద్ధికి ఏమైనా మార్గాలు ఉన్నాయని శోధించారని అటువంటి మహోన్నత వ్యక్తి క్లార్ మార్క్స అని వారు కొనియాడారు ఒక్కొక్క దేశ స్వతంత్రం కోసం ఒక్కో నాయకుడు పోరాటం నిర్వహించి జాతిపితగా ఆవిర్భించారని కానీ సమాప్త కార్మిక వర్గానికి ఏకైక జాతిపిత క్లార్ మార్క్స అని వారన్నారు పెట్టుబడి శ్రమవిలువ కార్మిక వర్గాన్ని పెట్టుబడిదారి వర్గం కార్మిక వర్గాన్ని ఎలా దోచుకుంటుందో పేద దేశాలను సామ్రాజ్యవాద దేశాలు ఎలా తమ గుప్పెట్లో పెట్టుకుంటాయో అనేక అంశాలు 185 సంవత్సరాల క్రితమే ఆయన రచనల ద్వారా ప్రపంచానికి తెలియజేశారు ప్రపంచంలో పెట్టుబడిదారి వర్గాన్ని కూల్చి కార్మిక వర్గం రాజ్యాధికారం ఎలా సాధించాలో ఆయన ఎప్పుడో సూచించారని నేడు కార్మిక వర్గం ఆయన చూపిన బాటలోనే నడుస్తున్నాయని వారు తెలిపారు లెనిన్,స్టాలిన్ మావో,చేగువేరా,చావిజ్ ఇలాంటి ప్రపంచ గుర్తింపు పొందిన నేతలు ఆయన చూపిన బాటలోనే నడిచారు మనదేశంలో పెట్టుబడిదారీ వర్గం కార్మిక వర్గంతో పాటు సామాన్య ప్రజానీకం యొక్క హక్కులను ఎలా కాలరాస్తుందో మనం నేడు ప్రత్యక్షంగా చూస్తున్నామని వారు తెలిపారు దేశంలో మోడీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం పెట్టుబడిదారీ విధానాలను వేగవంతం చేస్తుందని తద్వారా కార్మిక వర్గంతో పాటు సామాన్య ప్రజన్నికాన్ని బానిసలుగా తయారు చేస్తుందని దీని వ్యతిరేకంగా పోరాడాల్సిన అవసరం ఎంతైనా ఉందని వారు తెలిపారు కార్మిక హక్కులను చట్టాలను సాధించుకోవడం కోసం నిలబెట్టడం కోసం నేడు కార్లు మార్క్స్ఫూర్తితో ఉద్యమించాలని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు కొండయ్య గంగనపల్లి నాగార్జున, బాలగురవయ్య ఆంజనేయులు,ఓబుల్ రెడ్డి ఎం నరసింహులు రాయప్ప శివ తదితరులు పాల్గొన్నారు

## ప్రచారం ముమ్మరం చేసిన వైసీపీ శ్రేణులు



పులివెందుల, మేజర్ న్యూస్ : రానున్న సార్వత్రిక ఎన్నికలలో వైసిపి ప్రభుత్వం తీసుకొచ్చేందుకు ప్రతి ఒక్కరు కష్టపడి పని చేయాలని, 21వ వార్డులో కౌన్సిలర్ కోడి రమణ, వైసీపీ శ్రేణుల ఆధ్వర్యంలో విస్తృత ప్రచారాన్ని నిర్వహించారు. వాటిలో భాగంగా గురువారం 21వ వార్డులో గడపగడపకు కార్యక్రమంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి చేసినటువంటి అభివృద్ధి గురించి సంక్షేమ పథకాల గురించి తెలియజేస్తూ ,మళ్లీ ఈ పథకాలన్నీ కొనసాగాలన్న పులివెందుల అభ్యర్థిగా పోటీ చేస్తున్న వైయస్ జగన్మోహన్ రెడ్డి కి కడప పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న అవినాష్ రెడ్డి కి ఫ్యాను గుర్తుకు తమ అమూల్యమైన ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించవలసిందిగా వైఎస్ కాంగ్రెస్ పార్టీ 21 వ వార్డు కౌన్సిలర్ కోడి రమణ వార్డు ప్రజలను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో వైకాపా పార్టీ శ్రేణులు వీరా, రమేష్, వెంగళ రాయుడు, చందు, కే వెంకటసుబ్బయ్య, తరుణ్, శ్రీకాంత్, భరత్, శీను, వెంకటరమణ, సత్యనారాయణ, ఇతర వైకాపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి జనసేన నాయకులు నిరసన...

### గ్రూప్ వన్ పరీక్ష పేపర్లు లీక్ చేయడం దారుణం

### దాసరిపల్లి జయచంద్రారెడ్డి



ములకలచెరువు, మేజర్ న్యూస్ : ములకలచెరువు మండల కేంద్రంలో గురువారం తంబళ్లపల్లి నియోజకవర్గం టీడీపీ జనసేన పార్టీల ఉమ్మడి అభ్యర్థి దాసరిపల్లి జయచంద్రారెడ్డి ఆధ్వర్యంలో గ్రూప్ వన్ పరీక్ష పేపర్లు లీక్ చేసి అభ్యర్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్న ప్రభుత్వ తీరును నిరసిస్తూ టీడీపీ జనసేన పార్టీలు ప్రభుత్వ తీరును ఖండిస్తూ కళ్ళకు గంతలు కట్టుకుని నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా జయచంద్రారెడ్డి మాట్లాడుతూ అహర్నిశలు కష్టపడి చదివి ఉద్యోగాలకు సిద్ధం అవుతుంటే పేపర్ లీక్ చేస్తు వారి జీవితాలతో ఈ ప్రభుత్వం చెలగాటం ఆడుతున్నారు. పరిక్ష పేపర్లు లీక్ చేయడం కారణంగా నిరుద్యోగుల భవితవ్యం అయోమయంలో పడుతుంది అని ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుంది అంటూ ప్రభుత్వ తీరును తీవ్రంగా ఖండించారు. ఇటువంటి ప్రభుత్వాన్ని త్వరలోనే గద్దెదించే రోజులు త్వరలో వస్తాయన్నారు.ఈ కార్యక్రమంలో తంబళ్లపల్లె నియోజకవర్గం జనసేన ఇంచార్జ్ పోతుల సాయినాథ్ టీడీపీ మండల కన్వీనర్ పాలగిరి సిద్ద, కురబలకోట మండల కన్వీనర్ వైజీ సురేంద్ర ,తంబళ్లపల్లి నియోజకవర్గం బిసి సెల్ అధ్యక్షులు చెన్న కృష్ణ ,మాజీ జెడ్పీటీసీ కువైట్ శంకర్, టీడీపీ, జనసేన పార్టీల మండల ముఖ్య నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికలు విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు



వీరవల్లి మేజర్న్యూస్ : అన్నమయ్య జిల్లా వీరబల్లి మండలంలో కొంతమంది వ్యక్తులు ఎలక్షన్‌లో ఓటు హక్కు కల్పిస్తామని ఫోటోలు తీసుకుని రూల్స్ కు వ్యతిరేకంగా నమోదు చేయడం జరుగుతుందని అలా చేసిన వారిపై క్రిమినల్ చర్యలు ఉంటాయి తాసిల్దార్ శ్రీనివాసులు హెచ్చరించారు ఓటర్ లిస్టులో ఏవైనా సరే సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకువస్తే వాటిని తక్షణమే పరిష్కరిస్తామని ఆమె తెలియజేశారు బూత్ లెవెల్ ఆఫీసర్లు కూడా అప్రమత్తంగా ఉండాలని డబల్ ఎంట్రీలు వివాహమై గ్రామా లలో లేనివారు చనిపోయిన వారు సంబంధిత వ్యక్తుల ను ఓటర్ లిస్ట్ నుంచి తొలగించాలని బిఎల్ఓలను ఆదేశించారు జరగబోయే ఎన్నికలను సాధా రణ వాతావరణంలో శాంతియుతంగా జరపడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది పాల్గొనడం జరిగింది

## ఆలయాల పునర్నిర్మాణ భూమి పూజ



పులివెందుల అర్బన్, మేజర్‌న్యూస్ : పులివెందుల పట్టణ పరిధిలోని పలు ఆలయాల పునర్నిర్మాణ పూజలు మరియు కోనేరు షెడ్లు ప్రారంభించారు. వాటిలో భాగంగా గురువారం పులివెందుల పట్టణంలోని పాత సంతమార్కెట్ ఆంజనేయ స్వామి గుడి పునర్నిర్మాణం కొరకై భూమి పూజ కార్యక్రమాన్ని వైయస్ మనోహర్ రెడ్డి మరియు గ్రూప్ ఆఫ్ టెంపుల్ చైర్మన్ చింతకుంట సుధీకర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. భూమి పూజ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ ఇన్చార్జి వైయస్ మనోహర్ రెడ్డి , మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, రాష్ట్ర సివిల్ సప్లై డైరెక్టర్ గంగాధర్ రెడ్డి, జే సి ఎస్ కన్వీనియరులు పార్నపల్లి కిషోర్ , చంద్రమౌళి, అంకాలమ్మ గుడి చైర్మన్ బ్యాటరీల ప్రసాద్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ వారికి ఆంజనేయ స్వామి గుడిలో ప్రత్యేక పూజలు చేయించి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం వారినిదుషాల్వాలతో,పూలహారాలతో సత్కరించారు. ఆంజనేయ స్వామి గుడిలో గుడి పునర్నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమాన్ని వారి టెంకాయ కొట్టి అలాగే పట్టణంలోని రింగ్ రోడ్డు సమీపంలో ఉన్న రంగనాథ స్వామి దేవస్థానంలో కోనేరు కళ్యాణ మండపం, భోజనశాల గదులు, దేవస్థాన ఆవరణంలో పార్క్ ను ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆలయ నిర్మాణాల కోసం కోట్ల రూపాయలను మంజూరు చేయడం ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి దేవాలయాలపై ప్రత్యేక దృష్టి సారించి ఫాడ నిధుల కింద కూడా నిధులు మంజూరు చేయించడం వంటి వాటిలో పులివెందులలో దేవాలయాల రూపులేఖలు మార్చిన ఘనత కూడా వైయస్ కుటుంబీకులకే దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో మాధవాచారి, మురళి, ప్రశాంత్, సంపత్, రాజా, మల్లికార్జున ,తదితర వైకాపా నాయకులు పాల్గొన్నారు.

## వైసిపి జిల్లా విద్యార్థి ఉపాధ్యక్షులుగా సాయినారాయణ రెడ్డి



పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్: పోరుమామిళ్ల పట్టణంలో వైయస్సార్సీపీలో డిసి గోవిందరెడ్డి యువసేన అధ్యక్షులుగా పని చేస్తూ రక్తదానం, అన్నదానం, చిన్నారులకు స్కూల్ బ్యాగులు ఇవ్వడం వంటి కార్యక్రమాలు, సేవలు చేస్తున్న చాపాటి సాయినారాయణ రెడ్డికి వైసిపి జిల్లా విద్యార్థి విభాగం ఉపాధ్యక్షులుగా ముఖ్యమంత్రి వై ఎస్ జగనమోహన్ రెడ్డి నియమించారు. అదే విధంగా సాయి నారాయణ రెడ్డి పోరుమామిళ్ల లోని వైసిపి కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ నాకు 2021 సంవత్సరంలో కడప పార్లమెంట్ స్టూడెంట్ వింగ్ జనరల్ సెక్రెటరీగా నియమించారు. ప్రస్తుతం కడప జిల్లా విద్యార్థి భాగం ఉపాధ్యక్షులుగా నియమించుటకు కృషిచేసిన కడప ఎంపీ అవినాష్ రెడ్డి , జిల్లా అధ్యక్షులు సురేష్ బాబు, ఎమ్మెల్సీ డిసి గోవింద్ రెడ్డి, ఎమ్మెల్యే సుధ, బద్వేల్ యువ నాయకులు దేవసేన ఆదిత్య రెడ్డిలకు ధన్యవాదాలు తెలిపారు.

## దేవిరెడ్డి శంకర్ రెడ్డిని కలిసిన వైసీపీ నాయకులు



పులివెందుల అర్బన్, మేజర్‌న్యూస్ : దేవి రెడ్డి శివశంకర్ రెడ్డి ఇటీవల బెయిల్ పై విడుదల అయి హైదరాబాద్ లో ఉన్న దేవిరెడ్డీ శంకర్‌రెడ్డి ని వైయస్సార్ టి యాప్ రాష్ట్ర నాయకులు సి కె వెంకట్ నాథ్ రెడ్డి, పులివెందుల మునిసిపల్ నాయకులు దాసరి చంద్రమౌళి, డేనియల్ బాబు,జస్వంత్ రెడ్డిలు కలవడం జరిగింది. ఈ సందర్భంగా వారితో పలు విషయాలను ముచ్చటిస్తూ, వారి ఆరోగ్య పరిస్థితులు అడిగి తెలుసుకుంటూ దేవుడు దయతో ఎటువంటి కేసులు ఆటంకాలు లేకుండా పులివెందులకు వచ్చే విధంగా భగవంతుడు ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పులివెందుల వైకాపా నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా జనసేన పార్టీ 11వ ఆవిర్భావ దినోత్సవం

### పార్టీ గెలుపుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి -నియోజకవర్గ కార్యదర్శి నల్లంశెట్టి నాగార్జున

జమ్మలమడుగు, మేజర్‌న్యూస్ : జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆదేశాలతో రాష్ట్రం లోని అన్ని ప్రాంతాల్లో ఎక్కడ సమస్యలు ఉన్నా అక్కడ జన సైనికులు ముందుండి వాటి పరిష్కారానికి కృషి చేయాలని జమ్మలమడుగు నియోజకవర్గ కార్యదర్శి నల్లంశెట్టి నాగార్జున పేర్కొన్నారు. గురువారం జనసేన పార్టీ 11 ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జమ్మలమడుగు పట్టణంలోని జనసేన నాయకులు నల్లంశెట్టి నాగార్జున మరియు దేరంగుల జగదీష్ ఆధ్వర్యంలో జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పట్టణంలోని పలగాడి సెంటర్ వద్ద గల జనసేన పార్టీ కార్యాలయం నుంచి పాత బస్టాండ్ మీదుగా ప్రొద్దుటూరు రోడ్డు వరకు అక్కడి నుంచి తిరిగి పార్టీ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం పట్టణంలోని అలంకార్ థియేటర్ నందు పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాయలసీమ జోన్ జనసేన పార్టీ 2004 ఎన్నికల కార్యక్రమాల నిర్వహణ కమిటీ కో కన్వీనర్ రంజిత్ కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నియోజవర్గ కార్యదర్శి నల్లంశెట్టి నాగార్జున మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో పార్టీ అధినేత ఆదేశాల మేరకు అభ్యర్థుల గెలుపు కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపు నిచ్చారు. రాయలసీమ అన్ని రకాలుగా అభివృద్ధి చెందాలని జమ్మలమడుగులో ఉక్కు ఫ్యాక్టరీ స్థాపించాలంటే కేంద్రం సహాయం కావాలని అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరగాలంటే రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం నుంచి మద్దతు కావాలని జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ బిజెపి పార్టీతో పొత్తు కుదుర్చుకున్నారని తెలిపారు. ఈ విషయాన్ని ప్రతి ఒక్కరూ గమనించి పార్టీ గెలుపుకు కృషి చేయాలని కోరారు. ముందుగా



రాయలసీమ జోన్ కన్వీనర్ రంజిత్ కుమార్ ను జనసేన నాయకులు ఘనంగా సత్కరించారు. అనంతరం జనసేన నాయకులు దేరంగుల జగదీష్ మాట్లాడుతూ పార్టీ అధినేతఆదేశాలతో నియోజకవర్గంలో జనసేన, టిడిపి, బిజెపి కలసికట్టుగా కృషి చేస్తే జమ్మలమడుగు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి తప్పకుండా అధిక మెజారిటీతో గెలుపొందుతారని తెలిపారు. అప్పుడే జమ్మలమడుగు నియోజక వర్గంఅన్నివిధాలుగా అభివృద్ధి చెందుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని 6 మండలాల జనసేన పార్టీ నాయకులు, ఇన్చార్జీలు, కార్యకర్తలు, టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పోషణ పక్వాడ మిల్లెట్స్ పై దృష్టి సారించాలి



రైల్వే కోడూరు. మేజర్‌న్యూస్ : రైల్వేకోడూరు మండలంలో ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో సెట్టిగుంట సెక్టార్ లోని మాధవరం పోడు అంగన్వాడీ కేంద్రము నంద ఏసిడిపిఓ సరళా దేవి మరియు సెక్టార్ సూపర్వైజర్ గుణవతి ఆధ్వర్యంలో పోషణ్ పక్వాడా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులైన గర్భవతులు బాలింతలు, పిల్లల తల్లిదండ్రులు పాల్గొనడం జరిగినది. ఏసిడిపిఓ సరళ దేవి మాట్లాడుతూ చిరుధాన్యాల విశిష్టత వాటి ప్రయోజనాల గురించి తల్లిపాల విశిష్టతను గురించి పిల్లలలో పెరుగుదల పర్యవేక్షణ గురించి అవగాహన గురించి తల్లిదండ్రులకు వివరించారు. మరియు ప్రాజెక్టు పరిధిలోని ఓబనపల్లి పంచాయితీ చియ్యవరం, కోడూరు, పుల్లంపేట మండల పరిధిలోను పోషణ్ పక్వాడ కార్యక్రమాలు విజయవంతంగా జరిపినట్లు వారు తెలిపారు.

## ఘనంగా జనసేన ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



ములకలచెరువు, మేజర్‌న్యూస్ : ములకలచెరువు మండల కేంద్రంలోని మూడు రోడ్ల కూడలిలో గురువారం జనసేన ఆవిర్భావ దినోత్సవ వేడుకలు తంబళ్లపల్లి నియోజకవర్గ జనసేన ఇన్‌చార్జి పోతుల సాయినాథ్ ఆహ్వానం మేరకు తంబళపల్లి నియోజకవర్గ టీడీపీ జనసేన పార్టీల ఉమ్మడి అభ్యర్థి దాసరిపల్లి జయచంద్ర రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో భాగంగా ములకలచెరువు విద్యుత్ సబ్ స్టేషన్ నుండి మూడు రోడ్ల సర్కిల్ వరకు బైక్ ర్యాలీగా జయచంద్రారెడ్డి మరియు సాయినాథ్ బైక్ నడిపి కార్యకర్తలను ఉత్సాహపరిచారు. అనంతరం కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్ పాలగిరి సిద్ద, కురబలకోట మండల కన్వీనర్ వైజీ సురేంద్ర ,తంబళ్లపల్లి నియోజకవర్గం బిసి సెల్ అధ్యక్షులు చిన్న కృష్ణ, మాజీ జెడ్పీటీసీ కువైట్ శంకర్,జనసేన నాయకులు శ్రీనివాసులు, షోరూం సూరి, టీడీపీ, జనసేన నాయకులు పాల్గొన్నారు.

## ఎన్నికల నేపథ్యంలో పోలీసుల కవాతు



కొండాపురం, మేజర్‌న్యూస్: జిల్లా ఎస్పీ సిద్దార్థ్ కౌశల్ ఆదేశాలు మేరకు అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ప్రజలకు మేమున్నామని భరోసా ఇచ్చేందుకు పోలీసులు కవాతు నిర్వహిస్తున్నారు. కొండాపురం మండలంలో కొండాపురం, చౌటిపల్లె గ్రామాల్లో కేంద్ర బలగాలతో కలిసి స్థానిక పోలీసులు కవాతు నిర్వహించారు. ప్రజలు స్వేచ్ఛగా ఓటు హక్కు వినిగించుకోవచ్చని ప్రజాస్వామ్య విరుద్ధంగా వ్యవహరించే వారికి తగిన చర్యలు తప్పవని సందేశం ఇచ్చేందుకు కవాతు నిర్వహిస్తున్నట్లు సర్కిల్ ఇన్స్పెక్టర్ వేణుగోపాల్ తెలిపారు. ఎన్నికల సమయంలో ప్రజలు ఎవరు కూడా ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా స్వేచ్ఛాయుత వాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. ప్రజలకు ఓటర్లందరికి రక్షణగా తామున్నామని ధైర్యం ఇచ్చేందుకే ఈ కవాతు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఎలాంటి చట్టవిరుద్ధమైన కార్యకలాపాలైనా తమ దృష్టికి వచ్చినట్లయితే వెంటనే పోలీసులు సమాచారం ఇవ్వాలని కోరారు. ఈకార్యక్రమంలో సబ్ ఇన్స్పెక్టర్ యోగేంద్ర మరియు పోలీసు స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## అన్ని దానాల్లో కన్న అన్నదానం గొప్ప.. రామిరెడ్డి ధ్వజారెడ్డి



రైల్వే కోడూరు, మేజర్‌న్యూస్ : అన్ని దానాల్లోకల్లా అన్నదానం గొప్పదని రైల్వే కోడూరు వైసిపి సీనియర్ నాయకులు ఉప మండల అధ్యక్షుడు రామిరెడ్డి ధ్వజారెడ్డి అన్నారు గురువారం స్థానిక పట్టణంలోని వైసీపీ కార్యాలయం పక్కన రాజన్న క్యాంటీన్ ను ఆయన ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రతి నిరుపేదకు వైసీపీ కార్యాలయానికి వచ్చిన ప్రతి ఒక్కరూ భోజనాలను స్వీకరించాలని ఆయన అన్నారు రానున్నది ఎన్నికల సమయమని అందరికీ అనుకూలంగా ఉండే రాజన్న క్యాంటీన్ ను ఏర్పాటు చేస్తామని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ముఖ్యంగా రాజంపేట పార్లమెంటు సభ్యులు పెద్ద రెడ్డి మిధున్ రెడ్డి రైల్వే కోడూరు ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు సహకారంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని అన్నారు. ఈ కార్యక్రమంలో స్కిల్ డెవలప్మెంట్ చైర్మన్ అజయ్ రెడ్డి, సుకుమార్ రెడ్డి, ఉపసర్పంచ్ తోట శివ సాయి, రమణారెడ్డి, రాజారెడ్డి, తోపాటు వైసీపీకి చెందిన ప్రముఖులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి వైయస్ జగన్ తోనే సుపరిపాలన

## ఎంపీ అవినాష్ రెడ్డి, ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి



చెన్నూరు, మేజర్‌న్యూస్ : ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి చేపట్టిన సంక్షేమ పథకాలు దేశంలో ఏ రాష్ట్రంలో అమలు కాలేదని, అన్ని వర్గాల ప్రజల కు అణుగునగా సంక్షేమ పథకాలను అందించిన ఘనత ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి దేనని ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి అన్నారు, గురువారం సాయంత్రం చెన్నూరు లో సిద్ధం సభను వైయస్సార్సీపి నాయకులు పెద్ద ఎత్తున నిర్వహించారు, ఈ సభకు ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి, ఎమ్మెల్యే పోచం రెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి, రాష్ట్ర ఆర్టీసీ చైర్మన్ దుగ్గాయ పల్లె మల్లికార్జున రెడ్డి వైయస్సార్సీపి జిల్లా అధ్యక్షులు సురేష్ బాబు, టిటిడి బోర్డుమెంబర్ మా సీమ బాబు, రాష్ట్ర సోషల్ వెల్ఫేర్ అధ్యక్షులు పులి సునీల్ కుమార్, రాష్ట్ర హార్టికల్చర్ సంబటూరు ప్రసాద్ రెడ్డి, వైఎస్ఆర్సిపి జిల్లా ఉపాధ్యక్షులు గుమ్మ రాజేంద్ర ప్రసాద్ రెడ్డి, హాజరయ్యారు, మండల వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని చెన్నూరు పోలీస్ స్టేషన్ నుండి, పాత రోడ్డు మీదగా పార్కు వీధి నుండి, సభా ప్రాంగణం కొత్త రోడ్డు వరకు భారీ ర్యాలీ నిర్వహించారు, ఈ సందర్భంగా ఎంపీ అవినాష్ రెడ్డి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి భారతదేశంలో ఏ రాష్ట్రంలో జరగనని సంక్షేమ పథకాలు మన రాష్ట్రంలో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు, ఇందులో గత ప్రభుత్వంలో లాగ జన్మభూమి కమిటీలు లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి, కులమతాలకు అతీతంగా, పార్టీలకతీతంగా నేరుగా లబ్ధిదారుని ఖాతాలో జమ చేయడం జరిగిందన్నారు, ఇందులో ఎవరి రికమండేషన్ అక్కరలేదు, ఎవరికి లంచాలు ఇవ్వాల్సిన పనేలేదని ఆయన అన్నారు, అన్ని పథకాలు కూడా అక్కా చెల్లెమ్మలకే ఎక్కువ ప్రాధాన్యత కల్పించడం జరిగిందన్నారు, మీ కుటుంబాలలో లబ్ధి చేకూరి ఉంటేనే తనకు ఓటు వేయాలని చెప్పిన ఏకైక ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అని ఆయన కొనియాడారు, ఇన్ని సంక్షేమ పథకాలు, అభివృద్ధి చేసినందుకే ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి రాష్ట్ర ప్రజలు మళ్లీ ముఖ్యమంత్రిని చేసేందుకు సిద్ధం కావడం జరిగిందన్నారు, ఇది తెలిసి చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్, బిజెపి అన్ని కలిసి పోటీకి సిద్ధమయ్యాయి అంటే, ముఖ్యమంత్రి కి ప్రజల బలం ఎంత ఉందో వారికి అర్థమవుతుందని తెలిపారు. ఎమ్మెల్యే పోచమరెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి మాట్లాడుతూ, చెన్నూరు మండలాన్ని అన్ని రకాలుగా కోట్లాది రూపాయలతో అభివృద్ధి చేయడం జరిగిందన్నారు, కొంతమంది ఇవన్నీ జీర్ణించుకోలేక చెన్నూరులో టిడిపి పార్టీలో ఎక్కువ చేరికలు జరుగుతున్నాయని చెప్పడం ఆశాస్పదంగా ఉందన్నారు, చెన్నూరు తూర్పు హరిజనవాడ, బెస్త కాలనీ, అరుంధతి నగర్, నుండి 200 కుటుంబాలకు పైగా పార్టీలో చేరడం జరిగిందన్నారు, ఇంత పెద్ద ఎత్తున పార్టీకి ప్రజలు బ్రహ్మరథం పడుతుంటే, కొన్ని పచ్చ పత్రికలు వక్రీకరించి రాయడం వారి విజ్ఞతకే వదిలేస్తున్నామని తెలిపారు, వైయస్ఆర్సీపీ సమిష్టిగా పోరాటం చేస్తుందని, మేమంతా ఎన్నికలకు సిద్ధం గా ఉన్నామని కమలాపురం నియోజకవర్గం లో మూడవసారి పార్టీ జెండా ఎగరవేయడం తధ్యమని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు, జిల్లా అధ్యక్షులు సురేష్ బాబు, రాష్ట్ర ఆర్టీసీ చైర్మన్ దుగ్గాయపల్లె మల్లికార్జున రెడ్డి, టిటిడి బోర్డు మెంబర్ మా సీమ బాబు, సి కె జెడ్పిటిసి యువ నాయకులు నరేన్ రామాంజనేయులు రెడ్డి లు మాట్లాడుతూ, కమలాపురం నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ పుత్తా నరసింహారెడ్డి నేను చెన్నూరు కు అల్లుడిని, మనవడి నని చెప్పుకోవడం జరుగుతుందన్నారు, ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి స్థానికుడు కాదని వేరే జిల్లా వాసి అని చెప్పడం జరుగుతుందని , నాలుగు సార్లు ఓడిపోయాను ఐదవ సారి నాకు అవకాశం ఇవ్వాలని కోరడం హాస్యాస్పదంగా ఉందని, పక్క జిల్లా వారినైనా ప్రోత్సా హిస్తాం గాని నీకు ఓట్లు వేయమని పుత్తా నరసింహారెడ్డి కి ఓట్లు వేయకుండా ఒక్కసారి కాదు రెండుసార్లు కాదు నాలుగుసార్లు కమలాపురం నియోజకవర్గ ప్రజలు చీ కొట్టి ఓడిచ్చారంటే అర్థం చేసుకోవచ్చన్నారు, ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డిని అలాగే ఎంపీ అవినాష్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో కమలాపురం నియోజకవర్గ ప్రజలు ఆశీర్వదించడం తధ్యమని వారు తెలిపారు, ఇక ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన పథకాలకు, ప్రజలు ఏకపక్షంగా ఉండడంతో, ఈ సార్వత్రిక ఎన్నికల్లో అన్ని పార్టీలు కలిసి గుంపులు గుంపులుగా రావడం జరుగుతుందన్నారు, కానీ సింహం సింగిల్గానే వస్తుందని, రాష్ట్ర ప్రజలందరూ కూడా ముఖ్యమంత్రిని ఆశీర్వదించి మళ్లీ ముఖ్యమంత్రిగా అత్యధిక స్థానాలు ఇవ్వడం జరుగుతుందని వారు తెలిపారు, ప్రజలందరూ గమనించాలని గతంలో ప్రభుత్వాలు ఎలా ఉన్నాయి, ఇప్పుడు మన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత ఎన్ని సంక్షేమ పథకాలు ఇచ్చారు, ఎంత అభివృద్ధి చేశారు అనే విషయాలు గమనించాలని తెలిపారు, పెత్తందారుల కోసం అన్ని పార్టీలు కలిసి వస్తున్నాయని, పేద ప్రజలకు అండగా నిలిచిన వైయస్ఆర్సీపీని ఆశీర్వదించాలని జగన్మోహన్ రెడ్డిని మళ్లీ సీఎం గా చేసే బాధ్యత మనమంతా తీసుకోవాలని వారు ఈ సందర్భంగా తెలియజేశారు, ఈ కార్యక్రమంలో ఎంపీపీ చీర్ల సురేష్ యాదవ్, వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్, జి ఎన్ భాస్కర్ రెడ్డి, వైయస్సార్ సిపి టౌన్ కన్వీనర్ ముదిరెడ్డి సుబ్బారెడ్డి, డిప్యూటీ మేయర్ బండి నిత్యానంద రెడ్డి, వైయస్ఆర్సీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆర్ వి ఎస్ ఆర్, సీనియర్ నాయకులు గణేష్ రెడ్డి, రాష్ట్ర అటవీ శాఖ డైరెక్టర్ శ్రీలక్ష్మి, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ చంద్ర ఓబుల రెడ్డి, వైయస్ఆర్సీపీ సీనియర్ నాయకురాలు భాగ్యమ్మ, జె సి ఎస్ మండల కన్వీనర్ నిరంజన్ రెడ్డి, శ్రీనివాసరాజు, గుమ్మల్ల సాయి కుమార్ రెడ్డి, ప్రదీప్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, నిత్య పూజ, పీసీ కేశవరెడ్డి, మైనార్టీ నాయకులు సాదిక్ అలీ, వారీష్, హస్రత్, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

# ముక్కాకి బ్రహ్మరథం

## ఐదు లక్షలతో వైకోటలో వాటర్ ప్లాంట్ ప్రారంభం

## ప్రతి ఒక్కరికి అండగా ఉంటానంటూ రూపానంద రెడ్డి హామీ





ఓబులవారిపల్లి, మేజర్‌న్యూస్ : ఒబులవారి పల్లి మండలం వై.కోట గ్రామంలో రైల్వేకోడూరు టిడిపి ఇన్ఛార్జ్, ముక్కా రూపానంద రెడ్డి ఫౌండేషన్ అధినేత ముక్కా రూపానంద రెడ్డి ప్రజల బ్రహ్మరథం పెట్టారు. ఐదు లక్షలతో ముక్కా ఫౌండేషన్ సహాయ సహకారాలతో ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్ ను గురువారం ఆయన ప్రారంభించారు. గత కొద్ది సంవత్సరాలుగా ఓబులవారిపల్లి మండలం లోని వై. కోట గ్రామ ప్రజలు శుభ్రమైన త్రాగునీటి వసతి లేక ఎన్నో రకాల అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారు. ప్రజల మనుగడకు కనీస వసతులలో ఒకటైన నీటిని కూడా నేటి ప్రభుత్వం సక్రమంగా సరఫరా చేయలేకపోయిందనీ,ఈ విషయం పై స్పందించిన ముక్కా రుపానంద రెడ్డి మరియు సాయి వికాస్ రెడ్డి తమ ఫౌండేషన్ తరఫున 5 లక్షల రూపాయలు ఖర్చు చేసి ఒక వాటర్ ప్లాంట్ ను నిర్మించారు. ప్రజల దాహార్తిని తీర్చడానికి నిర్మించిన ఈ ప్లాంట్ ను గురువారం ఆయన స్వహస్తాలతో ప్రారంభించారు. ఈ నేపథ్యంలో అపర భగీరథుడిలా తమ కష్టాలు తీర్చిన ముక్కా రుపానంద రెడ్డి గారికి ఆ గ్రామ వాస్తవ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు. అడిగిన వెంటనే సహాయం చేయడానికి సదా ముందుండే ఇలాంటి నాయకుడే నేటి సమాజానికి ఎంతో అవసరమని ఈ సందర్భంగా వారు తమ అభిప్రాయాన్ని కూడా వ్యక్తం చేశారు. మా గ్రామానికి ఇంత మంచి చేసిన నాయకుడికి వైకోట గ్రామస్తులు ఘన స్వాగతం పలిచారు.

# చక్కగా చదివి ఉన్నతంగా ఎదగాలి

## మున్సిపల్ ఇన్‌చార్జ్ వైఎస్ మనోహర్ రెడ్డి



పులివెందుల, మేజర్‌న్యూస్ : విద్యార్థినిలు చక్కగా చదివి ఉన్నతంగా ఎదగాలని మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి గురువారం స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలను రూ 4కోట్ల పాడ నిధులతో నిర్మించిన పాఠశాలను ప్రారంభించారు. ఆయనతోపాటు పాడ ఓఎస్డి అనిల్ కుమార్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, సివిల్ సప్లై రాష్ట్ర డైరెక్టర్ ఆల్ గంగాధర్ రెడ్డి, ఆ వార్డు కౌన్సిలర్ గాజుల శైలజ లతో కలిసి ప్రారంభించారు. అలాగే తరగతుల గదులను కూడా ప్రారంభించారు. ఈ సందర్భంగా వైయస్ మనోహర్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి చదువుల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నాడు అన్నారు. అతి పేదవాడు కార్పొరేట్ విద్యను అందుకునేలా పాఠశాల రూపు రేఖలను మార్చడమే కాకుండా నాణ్యమైన విద్యను ప్రతి ఒక్కరికి అందేలా చూస్తున్నాడన్నారు. అంతేకాకుండా విదేశీ విద్యను కూడా అందుబాటులోకి తీసుకొచ్చారన్నారు. కార్పొరేట్ పాఠశాలలకు ఏమాత్రం తీసిపోకుండా అన్ని వసతులతోపాటు డిజిటల్ తరగతులు, ట్యబులు, మంచి యూనిఫామ్ షూస్ బ్యాగులు పుస్తకాలు ఉచితంగా అందజేసి నాణ్యమైన విద్యను అందిస్తున్న మీ జగన్ మామయ్యకు మీరంతా రుణపడి ఉన్నామన్నారు. పాఠశాలలో బాగా చదువుకుంటూ ఉన్న స్థాయికి ఎదిగి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం,తదితరులు పాల్గొన్నారు.

# లిఫ్ట్ ఇరిగేషన్ కలను నెరవేర్చిన వైసిపి ప్రభుత్వం

## ఎం.పి. అవినాష్ రెడ్డి

కలసపాడు, మేజర్‌న్యూస్: బద్వేలు నియోజకవర్గం కలసపాడు మండలంలోని ఎగువ రామాపురం, తంబళ్లపల్లె, తెల్లపాడు, కొండపేట, దూలం వారిపల్లె, గ్రామాల చెరువులు బోర్లలో నీటి వనరులు పుష్కలంగా ఉండే పరిస్థితులను కల్పించేందుకు మన ఎమ్మెల్సీ డీ సి.గోవింద రెడ్డి కృషి పట్టుదలతో సాదించారని, అయన కృషి ఎంతో ఉందని కడప పార్లమెంట్ సభ్యులు వైయస్ అవినాష్ రెడ్డి పేర్కొన్నారు.గురువారం మండలంలోని తెల్లపాడు ఇరిగేషన్ ద్వారా తడుకు వాగు చెరువుకు నీటిమల్లింపు కార్యక్రమాన్ని ఎంపీ అవినాష్ రెడ్డి ఎమ్మెల్సీ డి సీ గోవిందరెడ్డి, డాక్టర్ సుధా, లిఫ్ట్ ఇరిగేషన్ ను ప్రారంభించారు అనంతరం ఎంపీఅవినాషరెడ్డి,మాట్లాడతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి,తో కలిసినప్పుడల్లా మాతో మాట్లాడే గోవింద రెడ్డి పట్టువదలని విక్రమా ర్కుల్లా విన్నవించి ఈరోజు మన రైతన్నల కోరిక కళ కార్యరూపం దాల్చడానికి కృషికి చేశారని తెలిపారు.ఎమ్మెల్సీ డీ సి గోవిందరెడ్డి మాట్లాడుతూ “మాట ఇస్తే తప్పేదేలే” అన్నకు తగ్గ తమ్ముడిలా బై ఎలక్షన్లలో ఎంపీ అవినాష్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం తెల్లపాడు గ్రామ పంచాయతీ లో తెలుగు గంగ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసిన రెండు నెలల లోపే పనులు పూర్తి చేసి ప్రారంభోత్సవానికి సిద్ధం చేయడం జరిగింది.లిఫ్ట్ ఇరిగేషన్ ప్రారంభోత్సవానికి మన ప్రియతమ నాయకులు ఎంపీ అవినాష్ రెడ్డి ఎమ్మెల్సీ గోవింద రెడ్డి, ఎమ్మెల్యే సుధా చేతుల మీదుగా ప్రారంభోత్సవం జరిగింది ఈ లిఫ్ట్ ఇరిగేషన్ వల్ల తెల్లపాడు, తంబళ్లపల్లి , రామాపురం గ్రామపంచాయతీ పరిధిలో లోని గ్రామాలలో వేల ఎకరాలు సస్యశ్యామలం అవుతాయని. ఈ కార్యక్రమానికి కలసపాడు మండల రైతులు మండలంలోని ప్రస్తుత, మాజీ వైఎస్ఆర్సిపి సర్పంచులు ఎంపీటీసీలు ఎంపీపీలు జడ్పీటీసీలు వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు ప్రజలు పార్టీలోని అందరూ పాల్గొ,న్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ యువ నాయకులు ఆదిత్య రెడ్డి, బద్వేలు అసెంబ్లీ ఎన్నికల పరిశీలకులు నిమ్మకాయల సుధాకర్ రెడ్డి నియోజకవర్గం అదనపు సమన్వయకర్త విశ్వనాథరెడ్డి కూడా చైర్మన్ గురు మోహన్ ఫుడ్ కమిషన్ చైర్మన్ చిత్త విజయ ప్రతాపరెడ్డి, కడప నాయకులు ఎల్లారెడ్డి ప్రభాకర్ రెడ్డి గురు ప్రణీత్ రెడ్డి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వెంకట రామయ్య, ఏ ఈ ఉద్యాన శాఖ సలహాదారులు ప్రసాద రెడ్డి, ఎంపీపీ నిర్మల నారాయణ ,మండల పార్టీ అధ్యక్షులు సగిలి సుదర్శన్ , జెసిఎస్ కన్వీనర్ చిత్తా రాజశేఖర్ రెడ్డి , తెల్లపాడు మాజీ సర్పంచ్ రమణారెడ్డి, వైఎస్ఆర్సిపి మండల నాయకులు సూధా రామకృష్ణారెడ్డి, ఎంపీటీసీ నారాయణరెడ్డి, తెల్లపాడు సర్పంచ్ లైసమ్మ,,సహకార సొసైటీ అధ్యక్షుడుపురుషోత్తం రెడ్డి, జడ్పిటిసి గురివిరెడ్డి, ప్రజాప్రతినిధులు ఇరిగేషన్ అధికారులు మండల వైసిపి నాయకులు యువ నాయకులు సర్పంచులు ఎంపీటీసీలు వైసిపి కార్యకర్తలు రైతులు మహిళలు అభిమానులు పాల్గొన్నారు.

# రైతుల, కార్మికులపై నల్ల చట్టాలను ఉపసంహరించుకోవాలి : సిఐటియు

పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ : పోరుమామిళ్లలోని పోస్ట్ ఆఫీస్ ఎదురుగా సిఐటియు ఆధ్వర్యంలో రైతాంగ కార్మిక పోరాటానికి మద్దతుగా దేశవ్యాప్తంగా నిరసన కార్యక్రమం జరుగుతుంది ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు భైరవప్రసాదు మాట్లాడుతూ దేశంలో రైతుల వ్యవసాయ కార్మిక రైతు చట్టాలను పదిలంగా ఉంచాలని గత సంవత్సరం చేసిన ఉద్యమము విజయం అయిందని ఆ ఉద్యమానికి బిజెపి ప్రభుత్వం దిగివచ్చి కార్మిక రైతు చట్టాలను హక్కులన్నింటికి బిజెపి ప్రభుత్వం ఉపసంహరించుకుంటామని సమ్మెను మోడీ, అమిత్ షా విరమింప చేయడం జరిగిందన్నారు.గత సంవత్సరము పోరాటంలో రైతులు మూడు నల్ల చట్టాలను ఉపసంహరించుకోవాలని, పెట్టిన కేసులు ఎత్తివేయాలని, చనిపోయిన కార్మిక రైతు కుటుంబాలకు ఒక్కొక్క కుటుంబానికి రూ.50 లక్షల ఇప్పించాలని ఆకుటుంబాలకు ఉద్యోగాలు కల్పించాలని, కనీస మద్దతు ధర కల్పించాలనే డిమాండ్లను వెంటనే అమలు చేయాలని వారు కోరారు. అందుకు హర్యానా పంజాబ్ నుంచి ఢిల్లీ నడిబొడ్డుకు రైతులు రాబోతుంటే ఢిల్లీ గ్రామ చివరిలోనే బాష్పవాయువులుతో, లాఠీలతో, ముళ్ళకంచెలతో ,తుపాకీ తూటాలతో భయ భ్రాంతులను పెట్టికాల్చడం జరిగింది. ఈ కాల్పుల్లో ఇరవై ఒక్క సంవత్సరం శుభకరణ్ సింగ్ యువరైతు ఆ బుల్లెట్లు తగిలి కాల్పుల్లో చనిపోగా, ఈఘటనలో 70 ఏళ్ల రైతు ఆపోరాటఉద్యమంలోనే ఆయన



చనిపోయాడని ఆవేదన వ్యక్తపరిచారు. ఇప్పటికైనా దేశ ప్రధాని బిజెపి మోడీ, అమీషా సర్కార్ రైతు కార్మిక పక్షాన నిలబడి నల్ల చట్టాలను ఉపసంహరించుకోవాలన్నారు. బిజెపి దుర్మార్గ పాలనకు నిరసనగా పోరుమామిళ్లల్లో పోస్టాఫీసు వద్ద నిరసనగా ధర్నా చేసి, తదనాంతరం పోస్టాఫీసు అధికారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు రత్నం ఐద్వాసంఘం జిల్లా ఉపాధ్యక్షులు షేక్ గౌసియాభేగం, బీబి లూర్దుమేరి రైతు సంఘం నాయకులు రవి, బాల గురయ్యా, కార్మికలు వెంకటలక్ష్మమ్మ ఓబులమ్మ తదితరులు పాల్గొన్నారు.

# రైతు వ్యతిరేక చట్టాలు రద్దు చేయాలని డిమాండ్ : సీఐటీయూ



జమ్మలమడుగు, మేజర్‌న్యూస్ : రైతు వ్యతిరేక చట్టాలు రద్దు చేయాలని చెప్పి ఢిల్లీలో జరుగుతున్నటువంటి ఆందోళనకు మద్దతుగా సీఐటీయూ ఆధ్వర్యంలో స్థానిక ఆర్డీవో కార్యాలయం ఎదుట సీఐటీయూ పట్టణ కార్యదర్శి దాసరి.విజయ్ నిరసన కార్యక్రమం చేయడం జరిగింది. అనంతరం స్థానిక ఆర్డీవో ఏ. శ్రీనివాసులు కి వినతి పత్రం అంద చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ నాయకులు మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం రైతులను చంపడం అన్యాయం అని గిట్టు బాటు దర కల్పించాలని పోరాటం చేస్తూ ఉంటే రైతులను చంపడం దారుణం అని తెలిపారు. ప్రజాస్వామ్య పద్ధతులో ఆందోళన నిర్వహిస్తే ఢిల్లీకి రాకుండా అడ్డుకోవడాన్ని ఖండించారు. డాక్టర్ స్వామినాథన్ సిఫారస్ ను అమలు చేయాల్సినటువంటి ప్రభుత్వం అమలు చేయకుండా వాటిని కొంత మంది దొంగలుగా వచ్చి పోరాటం చేస్తున్న వాళ్లపై దాడి చేయడం దారుణం అని తెలిపారు. వాటి సిఫారసులు అమలు చేయకపోవడం రైతు ప్రత్యేక చట్టాలు రద్దు చేసి రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని చెప్పి ఆందోళన చేయాల్సిన అవసరం ఉంది. వారికి మద్దతుగా జిల్లా వ్యాప్తంగా ధర్నాలు నిరసనలు,పోరాటాలు చేయడం జరిగిందనీ తెలిపారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు వినయ్ కుమార్,నరేంద్ర, దస్తగిరి, మున్నా, రమేష్ , తదితరులు పాల్గొన్నారు.

# మిట్స్ కళాశాలలో ఘనంగా అంతర్జాతీయ పై డే



కురబలకోట, మేజర్‌న్యూస్: మదనపల్లి ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ అండ్ (మిట్స్ కళాశాల) నందు గణిత శాస్త్ర విభాగం వారు గురువారం అంతర్జాతీయ పై డేను ఏర్పాటు చేశారు.గణితంలో వాడే ఒక గుర్తు పేరు “పై” అని,ఈ గుర్తు యొక్క ముఖ్య అంశాలను ఈ కార్యక్రమంలో చర్చించినట్లు కళాశాల మాథెమాటిక్స్ విభాగాధిపతి డాక్టర్ పి.రమేష్ రెడ్డి అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక గణిత గుర్తుకు ప్రత్యేకంగా దినోత్సవం జరపడం ఆశ్చర్యం అనిపించినా ఇది నిజమని,ఈ పై యొక్క విలువ 22/7 అంటే సుమారుగా 3.1415 అని అన్నారు.పై యొక్క విలువ 3.1415లోని మొదటి మూడు సంఖ్యలను అనగా 3 (మార్చి),14 (14వ తేది)గా తీసుకొని ప్రతి సంవత్సరం పై దినోత్సవం జరుపుతున్నారని ఆయన అన్నారు.భారత గణితవేత్తలు వేదాంగాలలోనూ,సులభ సూత్రాలలోనూ దీన్ని చర్చించి,విలువను గణించారని,ఒక వృత్తం చుట్టుకొలత దాని వ్యాసానికి మూడింతల పొడుగుంటుందని లెక్కించారన్నారు.విద్యార్థులు దీనిపై అవగాహన పెంచుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ఫిజిక్స్ విభాగాధిపతి డాక్టర్ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా షాజహాన్ బాషా



మదనపల్లె, మేజర్‌న్యూస్: మదనపల్లె నియోజకవర్గం ఉమ్మడి పార్టీల ఆధ్వర్యంలో టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా మాజీ ఎమ్మెల్యే షాజహాన్ బాషాను అధిష్టానం ప్రకటించింది. గతంలో ఈయన కాంగ్రెస్ పార్టీ శాసనసభ్యులుగా సేవలు అందించారు.నియోజకవర్గంలో ప్రజలలో సన్నిహిత సంబంధాలు కలిగిన నాయకుడిగా మంచి గుర్తింపు పొందారు.అంతే కాకుండా ప్రజలతో మమేకం కావడంలో అందరి ఆధారాభిమానాలు చూరగొన్నారు.పార్టీలో అందరితో సమన్వయం చేసుకోవడంతోపాటు పార్టీకి దూరంగా వున్న వారిని దగ్గరకి చేర్చుకోవడంలోన,గ్రూపులకు దూరంగా విభేదాలను పరిష్కరిం చుకోవడంలో ఆయనకు ఆయనే సాటి. రాజకీయాల్లో సుదీర్ఘ అనుభవం కలిగిన నాయకుడిగా ప్రజలందరికి సుపరిచితులు.

# ఘనంగా జనసేన పార్టీ 11వ వార్షికోత్సవ వేడుకలు



మైదుకూరు మేజర్‌న్యూస్ : మైదుకూరు లోని జనసేన పార్టీ నాయకుల ఆధ్వర్యంలో జనసేన పార్టీ 11వ వార్సికోత్సవాన్ని పురస్కరించుకుని నాయకులు కార్యకర్తల నడుమ మైదుకూరు పట్టణంలో ఘనంగా కేక్ కట్ చేసి వేడుక చేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి కందనూరు గోపి (రిటైర్డ్ కల్నల్) ముఖ్య అతిథిగా పాల్గొనగా జనసేన పార్టీ నాయకుడు గోశెట్టి చిలుంగారి కృష్ణమూర్తి మిత్రబృందం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు రామ గోవిందు, కర్రే పుల్లయ్య, విశ్వేశ్వరయ్య, పాలకొండయ్య, దండు శ్రవణ్, తరుగు సురేంద్ర, ధనుంజయ, మాధవ్, విజయ్ కుమార్, తేజ రెడ్డి, పవన్ కుమార్ పాల్గొనడం జరిగింది.

# సంక్షేమ పథకాల అమలులో ఏపీ అగ్రగామి

## మున్సిపల్ చైర్ పర్సన్ వి.మనూజా రెడ్డి




మదనపల్లె, మేజర్‌న్యూస్ : సంక్షేమ పథకాల అమలులో ఏపీ అగ్రగామిగా నిలిపి ప్రజల జీవితాల్లో వెలుగులు నింపిన నాయకుడు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ వి.మనూజా రెడ్డి కితాబునిచ్చారు.సోమవారం 10వ వార్డు పరిధిలోని లబ్ధిదారులకు జగనన్న ఇంటి పట్టాలు,టిడ్కో ఇంటి పట్టాలు,వైయస్సార్ ఆరోగ్యశ్రీ కార్డులను కౌన్సిలర్ సుగుణ ఆంజనేయులు ఆధ్వర్యంలో అందజేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన వి.మనూజా రెడ్డి మాట్లాడుతూ ఇచ్చిన మాట తప్పకుండా,ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి పని చేస్తున్నారని కొనియాడారు.గ్రామ,వార్డు సచివాలయ వ్యవస్థ సీఎం మానస పుత్రిక అన్నారు.సచివాలయాల ద్వారా ప్రజలకు సకాలంలో సంక్షేమ పథకాలు చేరడమే కాకుండా,వారి సమస్యలు సత్వర పరిష్కారమవుతున్నాయన్నారు. జగన్మోహన్ రెడ్డి పాలనను చూసి ఓర్వలేక,ఒంటరిగా ఎదుర్కొనే ధైర్యం లేకనే ప్రతిపక్ష నేత చంద్రబాబు నాయుడు జనసేన,బిజెపిలతో పొత్తు పెట్టుకున్నారని విమర్శించారు.అనంతరం కౌన్సిలర్ సుగుణ ఆంజనేయులు మాట్లాడుతూ సంక్షేమ పథకాల అమలులో గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్ల పాత్ర అమోఘమన్నారు.వాలంటీర్ల సేవలను గుర్తించి ముఖ్యమంత్రి వాలంటీర్లకు వందనం కార్యక్రమం పేరిట ఘనంగా సన్మానించుకోవడం జరుగుతోందన్నారు.ఎన్ని పార్టీలు ఏకమైన మరోసారి ఏపీలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి,వైసీపీ ప్రభంజనాన్ని అడ్డుకోలేరని ఆయన ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు సుగుణ ఆంజనేయులు,పాల్ చంద్రశేఖర్,లత సుధాకర్,ముబీనా సలీం,క్రిస్టియన్ మైనార్టీ సెల్ జనరల్ సెక్రటరీ రాజేష్,నాయకులు ఇర్ఫాన్ ఖాన్,పసుపు రవి మరియు లబ్ధిదారులు పాల్గొన్నారు.

# ఐసిడిఎస్ అధికారుల చేతివాటం

కమిషన్ల కక్కుర్తి కోసమే వస్తువుల కొనుగోలు.
ఐసిడిఎస్ అధికారులు కొనిన వస్తువులపై సమగ్రమైన విచారణ జరపాలి.
సిపిఐ పట్టణ కార్యదర్శి ప్రసాద్ డిమాండ్



జమ్మలమడుగు, మేజర్‌న్యూస్ : జమ్మలమడుగు ఐసిడిస్ ప్రాజెక్టు పరిధిలో గల అంగన్వాడీ కేంద్రాల నిర్వహణ సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ఒక అంగన్వాడి కేంద్రం నకు మూడు వేల రూపాయలు నిధులను విడుదల చేయడం జరిగిందని, ఈ నిధులను కూడా అంగన్వాడీ కార్యకర్త అకౌంట్లో జమ చేయడం జరిగిందని, ఈ నిధులతో అంగన్వాడీ కేంద్రంలో చిన్న పిల్లలకు అవసరమైనటువంటి, ప్లేట్లు, గ్లాసులు,పలకలు, అలాగే అంగన్వాడి కేంద్రం నిర్వహణకు కావాల్సిన వస్తువులను కొనుక్కొని చేయడానికి, అలాగే అంగన్వాడి కేంద్రంలో చిన్న చిన్న మరమ్మత్తు పనులు చేయడానికి ఈ నిధులను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేస్తే, జిల్లా పిడి దీనినే అదునుగా తీసుకొని సంబంధిత ప్రాజెక్టు సిడిపిఓ లకు హుకుం జారీ చేసి వారి అకౌంట్లో జమ చేసినటువంటి మూడు వేల రూపాయల డబ్బును తిరిగి వెనుకకి ఇప్పించుకొని, కొన్ని వస్తువులను కొనుగోలు చేయడం జరిగింది. అయితే పీడీ కొనుగోలు చేసిన ఈ వస్తువులలో కూడా, భారీ అవినీతి జరిగినట్లు, కేవలం కమిషన్ల కోసం కక్కుర్తి పడి సిడిపిఓలు అంగన్వాడి కార్యకర్తల దగ్గర్నుంచి బలవంతంగా డబ్బులు రికవరీ చేయడం జరిగింది. దీనిపైన కలెక్టర్ చొరవ చూపి విచారణ జరిపించాలని, ఈ విచారణ జరిగే క్రమంలో జిల్లా స్త్రీ శ్రీ సంక్షేమ శాఖ పీడిగా పని చేస్తున్నటువంటి శ్రీ లక్ష్మీ ని ప్రభుత్వానికి సరెండర్ చేసి నిష్పక్షపాతంగావిచారణ జరపాలని, ఇదే పిడి ఉండి విచారణ జరిగితే, మొత్తం విచారణ అంతటినీ కూడా పీడీ తప్పుదోవ పట్టించే అవకాశం ఉందని, కాబట్టి తక్షణం పీడీ ని ప్రభుత్వానికి సరెండర్ చేయాలని,అవినీతికి,కమిషన్లకు కక్కుర్తి పడినసిడిపిఓ లపై కఠిన చర్యలు తీసుకోవాలని, తీసుకున్న అమౌంట్ అంగన్వాడీ కార్యకర్తలకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు పాల్గొన్నారు.

# మీ ఇంటిలో మంచి జరిగి ఉంటే జగన్ కి ఓటు వేయండి

**ప్రతి అడుగులోనూ అభివృద్ధి, సంక్షేమం**
**వార్డు ప్రచారంలో డైరెక్టర్, చైర్మన్, కౌన్సిలర్**



పులివెందుల రూరల్, మేజర్‌న్యూస్ : వైకాపా ప్రభుత్వంలో మీ ఇంటిలో ఏదో ఒక పథకం రూపంలో మంచి జరిగి ఉంటేనే జగన్మోహన్ రెడ్డికి ఓటు వేయండి అని ధైర్యంగా అడగగలిగే నాయకుడు జగన్మోహన్ రెడ్డి అని సంక్షేమాన్ని అభివృద్ధిని సమపాలనలో పరిపాలన సాగిస్తున్న జగన్మోహన్ రెడ్డికి ఓటు వేసి గెలిపించాలని ఏపీ సివిల్ సప్లై డైరెక్టర్ గంగాధర్ రెడ్డి మరియు 28వ వార్డు కౌన్సిలర్ గుల్జార్ బేగం విస్తృత ప్రచారంలో పేర్కొన్నారు. వాటిలో భాగంగా గురువారం గడపగడపకు మన ప్రభుత్వం నగరిగుట్ట 28వ వార్డు కౌన్సిలర్ షేక్ గుల్జార్బీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా గౌటురు చిన్నప్ప మరియు ఏపీ సివిల్ సప్లై డైరెక్టర్ గంగాధర పాల్గొని ప్రభుత్వం చేసిన కార్యక్రమాలు అభివృద్ధి పనులు ఇంటి ఇంటికి వెళ్ళి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మస్తాన్, గంగిరెడ్డి, వీరాంజనేయులు, ఆది నారాయణ రెడ్డి, మల్లీశ్వరి, రవి, బాషా, శీను, రఫీ, రాజు, రవి కుమార్, కిరణ్, సుహహన్, చంద్ర శేఖర్, బాషా, బాబాజీ, లడ్డు మరియు వై సి పి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## గండి క్షేత్రంలో తలనీలాల వేలం పాట



చక్రాయపేట, మేజర్‌న్యూస్ : చక్రాయపేట మండలం శ్రీ వీరాంజనేయ స్వామివారి దేవస్థానం, గండి క్షేత్రము లో గురువారం తలనీలాలకు జరిగిన వేలం పాట నిర్వహించినట్లు ఆలయ అసిస్టెంట్ కమిషనర్ ముకుంద రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా పత్రికా ముఖంగా తెలియజేస్తూ సికింద్రాబాదుకు చెందిన మదర్ హ్యూమన్ హెయిర్ ఎంటర్ ప్రైజస్ ప్రొప్రైటర్ ఆదినారాయణ 65,11,000 రూపాయలకు హెచ్చుపాట పాడి టెండర్ దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో చైర్మెన్ కావలి క్రిష్ణ తేజ, పాలక మండలి సభ్యులు, దేవదాయ శాఖ తనిఖీదారు రమణ, ప్రధాన ఉప ప్రధాన అర్చకులు కేసరిస్వామి, రాజాస్వామి, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ పార్టీలో పలువురికి బాధ్యతలు అప్పగింత

**సీనియర్ నాయకులు ఎస్.రెడ్డి సాహెబ్**

మదనపల్లె, మేజర్‌న్యూస్ : అన్నమయ్య జిల్లా,మదనపల్లి మండల పరిధిలో కాంగ్రెస్ పార్టీలో పలువురికి బాధ్యతలు అప్పగించినట్లు ఆ పార్టీ సీనియర్ నాయకులు ఎస్.రెడ్డి సాహెబ్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా గురువారం పట్టణంలోని స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎస్టీ సెల్ మండల అధ్యక్షులుగా సీటీఎం పంచాయతీ మిట్టపల్లికి చెందిన పి.సోమశేఖర్,పట్టణ కాంగ్రెస్ ఉపాధ్యక్షులుగా పాలేటి,రూరల్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా బి.శరత్ కుమార్ రెడ్డి,పట్టణ జనరల్ సెక్రెటరీగా యస్.మహమ్మద్ అలీ,మదనపల్లి టౌన్ అనాథరైజ్డ్ అధ్యక్షులుగా ఎస్.కె.అమీర్ జాన్లను నియమించి వారికి నియామక పత్రాలను అందజేసినట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఎస్.రెడ్డి సాహెబ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పనిచేసే వారికి తగిన గుర్తింపు ఉంటుందన్నారు.కాంగ్రెస్ పార్టీ చరిత్ర ఎంతో సుదీర్ఘమైందని,త్వరలో జరుగబోవు దేశ సార్వత్రిక ఎన్నికల్లో పూర్వవైభవం సాధిస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.పార్టీలో నూతనంగా బాధ్యతలు చేపట్టిన వారికి శుభాకాంక్షలు తెలియజేస్తూ తమ బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల రూరల్ అధ్యక్షులు వై.సురేంద్రరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బద్వేలులో మరో పట్టణాన్ని నిర్మిస్తున్న కబ్జాదారులు

**రెవెన్యూ కను సన్నల్లో జాతీయ రహదారి-67 పక్కనే నిర్మాణాలు**

బద్వేలు మేజర్‌న్యూస్: అడిగేవారు లేరు అడ్డుకునే వారు లేరా దాదాపు 10 కోట్ల రూపాయలు విలువచేసే ప్రభుత్వ స్థలంలో అక్రమంగా నిర్మాణాలు,ఎక్కువ శాతం నకిలీ ఇంటి పట్టాలు గతంలో ఇచ్చిన ఇంటి పట్టాలు రాజంపేట అప్పటి ఆర్డిఓ ఎప్పుడో రద్దు చేశారు. సంబంధిత వీఆర్వో ఎందుకు పట్టించుకోవడం లేదు అర్థం కావడం లేదని స్థానికులు వాపోయారు. రెవెన్యూ అధికారులకు సిబ్బందికి దాదాపు రెండు కోట్ల రూపాయల ముడుపులు ముట్టాయనిఅక్రమ నిర్మాణాలపై సిపిఐ ఆందోళన చేసిన ఫలితం లేదు బద్వేలు పట్టణం బద్వేలు, గోపవరం మండలాల జంట కలయిక బద్వేలుకు కేవలం 5కిలోమీటర్ల దూరంలో గోపవరం మండలం ఉంది గోపవరం మండల రెవెన్యూ కార్యాలయంలో పనిచేసే దాదాపు 95 శాతం మంది ఉద్యోగులు సిబ్బంది బద్వేలు లోనే నివాసం ఉంటున్నారు గోపవరం రెవెన్యూ కార్యాలయం జాతీయ రహదారి-67 పక్కనే ఉంది గత రెండు వారాలుగా గోపవరం రెవెన్యూ కార్యాలయం కూతవేటు దూరంలో జాతీయ రహదారి పక్కన కబ్జాదారులు ఇంటి నిర్మాణాలు చేస్తున్నారని దౌర్జన్య పూర్వంగా జరుగుతున్న ఇంటి నిర్మాణాలపై రెవెన్యూ అధికారులు సిబ్బంది కన్నెత్తి చూడటంలేదు ఇప్పటికి నిర్మాణాలు జరుగుతూనే ఉన్నాయి అక్రమ నిర్మాణాలపై రెండు వారాల క్రితం సిపిఐ ఆధ్వర్యంలో రెవెన్యూ కార్యాలయాన్ని ముట్టడించి ఆందోళన చేశారు వెంటనే చర్యలు తీసుకుంటామని మండల తాసిల్దార్ చెప్పినప్పటికీ ఆచరణలో ఏమాత్రం ముందడుగు పడలేదు అక్రమ నిర్మాణాల గురించి అధికారులకు ఫిర్యాదు చేయవలసిన సంబంధిత వీఆర్వో ఎందుకు పట్టించుకోవడం లేదు ఎవరికి అంతుచిక్కడం లేదు భారీ స్థాయిలో ముడుపులు దండుకొని రెవిన్యూ సిబ్బంది అటువైపు వెళ్లడం లేదని ఆరోపణలు,వినిపిస్తున్నాయి అందుకు తగ్గట్టుగానే రెవెన్యూ అధికారులు ప్రవర్తిస్తున్నారు దాదాపు రెండు కోట్ల రూపాయలు మేరకు చేతులు మారినట్లు ఆరోపణలు గుప్పుమంటున్నాయి అందుకు తగ్గట్టుగానే రెవెన్యూ అధికారుల నడవడిక ఉంది ఎప్పుడో కొన్ని సంవత్సరాల క్రితం పట్టాలు ఇచ్చినట్లు చెబుతున్నప్పటికీ అప్పటి రాజంపేట ఆర్డిఓ ప్రభుత్వ అవసరాల దృష్ట్యా వాటిని రద్దు చేశారు కానీ ఈ విషయం బయట పడకుండా జాగ్రత్త పడుతున్నట్లు సమాచారం గోపవరం మండలం గోపవరం గ్రామపంచాయతీ



సర్వే నెంబర్లు 119,64,65 లో అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయి. రెవెన్యూ అధికారులకు సిబ్బందికి అంతా తెలిసే అక్రమ నిర్మాణాలు చేస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి అక్రమ నిర్మాణాలు యుద్ధ ప్రాతిపదికపై నిలిపివేయాలని మండల ప్రజలు ముక్తకంఠంతో కోరుతున్న అధికారుల్లో ఏమాత్రం చలనం లేదు ఇంటి పట్టాలు ఉంటే వాటిని అధికారులకు చూపవలసిన బాధ్యత నిర్మాణ దారులకు ఉంది నిర్మాణాలు చేస్తున్నవారు ఆర్థికంగా బలవంతులు అని చెప్పాలి ఆర్థికంగా అన్నీ ఉన్న వీరికి అధికారులు ఎలా ప్రభుత్వ స్థలంలో ఇంటి పట్టాలు ఇచ్చారు అనేది ప్రశ్న ఎప్పుడో రద్దు చేసిన ఇంటి పట్టాలు అడ్డుపెట్టుకొని అక్రమ నిర్మాణాలు చేస్తున్నారు వీటిలో చాలావరకు నకిలీ ఇంటి పట్టాలు ఉన్నట్లు సమాచారం ఈ విషయాన్ని అక్రమ నిర్మాణాలు చేస్తున్న కొందరు అంగీకరిస్తున్నారు బద్వేలు గోపవరం మండలాల్లో నకిలీ ఇంటి పట్టాలు ఎప్పటినుంచో రాజ్యం ఏలుతున్నాయి ఈ విషయం అందరికీ తెలిసిన బహిరంగ రహస్యం ఎవరిని ఆదర్శంగా తీసుకొని జాతీయ రహదారి పక్కన మరో పట్టణాన్ని నిర్మిస్తున్నారో అంతు చిక్కడం లేదు దాదాపు 10 కోట్ల రూపాయలు విలువచేసే ప్రభుత్వ స్థలం ఇప్పుడు కబ్జాదారుల పరమైంది అందులో రెండు కోట్ల రూపాయలు రెవెన్యూ అధికారులకు సిబ్బందికి ముడుపుల రూపములో వెళ్లినట్లు సమాచారం.

# ఉమ్మడి పార్టీల ఎమ్మెల్యే అభ్యర్థిగా షాజహాన్ బాషా

**మదనపల్లెలో టిడిపి శ్రేణుల సంబరాలు, భారీ బైక్ ర్యాలీ**

మదనపల్లె,మేజర్ న్యూస్ : తెలుగుదేశం పార్టీ అధిష్టానం విడుదం చేసిన రెండవ విడత ఎమ్మెల్యే అభ్యర్థులు జాబితాలో మదనపల్లి నియోజకవర్గం టిడిపి,జనసేన,బిజెపి ఉమ్మడి పార్టీల అభ్యర్థిగా మాజీ ఎమ్మెల్యే షాజహాన్ బాషా పేరును ప్రకటించడం జరిగింది.దీంతో గత కొంత కాలంగా పార్టీ శ్రేణులు,నాయకులు,కార్యకర్తల్లో నెలకొన్న ఉత్కంఠకు తెరపడింది.మదనపల్లె టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా షాజహాన్ బాషా పేరు ప్రకటనతో పార్టీ శ్రేణుల్లో సంబరాలు అంబరాన్నంటాయి.గురువారం టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు తీపి కబురుతో టిడిపిలో షాజహాన్ బాషా అభిమానులు పెద్ద ఎత్తున బాణా సంచా కాల్చి,మిఠాయిలు పంచి పెడుతూ నినాదాలు చేశారు.అలాగే షాజహాన్ బాషా తనయుడు,యువ నాయకుడు జునైద్ అక్బరీ ఆధ్వర్యంలో పట్టణంలోని నెహ్రూ బజార్,పుంగనూరు రోడ్డు,నిమ్మనపల్లి సర్కిల్,బెంగుళూరు రోడ్డు,ఎన్టీఆర్ సర్కిల్,కదిరి రోడ్డు మీదుగా పెద్దఎత్తున ద్విచక్ర వాహన ర్యాలీ నిర్వహించడం జరిగింది.అలాగే టిడిపి పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్బంగా టిడిపి నాయకులు,షాజహాన్ బాషా అభిమానులు మాట్లాడుతూ మదనపల్లి నియోజకవర్గంలో షాజహాన్ బాషా విజయం తథ్యం అని ధీమా వ్యక్తం చేశారు.ఉమ్మడి పార్టీల కూటమిలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా షాజహాన్ బాషా పేరును ప్రకటించిన పార్టీ అధినేత చంద్రబాబు నాయుడుకు కృతజ్ఞతలు తెలిపారు.షాజహాన్ బాషా మాజీ శాసనసభ్యులుగా మదనపల్లి నియోజకవర్గ అభివృద్ధికి ఎంతో కృషి చేశారని అలాగే భవిష్యత్తులో శాసనస భ్యులుగా



మరింత అభివృద్ధి చేయడానికి శక్తివంచను లేకుండా సేవలు అందిస్తారని ధీమా వ్యక్తం చేశారు.ఎన్నికల సంగ్రామంలో తెలుగుదేశం పార్టీ సూపర్ సిక్స్ పథకాలతో పాటు కూటమి అజెండాను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకువెళ్లి తిరిగి పూర్వవైభవం సంతరించుకునేలా నియోజక వర్గంలో టిడిపి జెండాను ఎగురు వేస్తామని ప్రకటించారు.ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో తెలుగుదేశం పార్టీ నాయకులు నాదెండ్ల విద్యాసాగర్,బాలు స్వామి,నవీన్ చౌదరి,నాగూర్ వలి,షంషీర్,పఠాన్ ఖాదర్ ఖాన్,నాదెండ్ల శివన్న,సంగం హరి,బాలమాలి శేఖర్,రాగినేని రఘుపతి నాయుడు,గిరీష్ కుమార్,ఇంతియాజ్,సైదు,పూలకుంట్ల హరిబాబు,విద్యాసాగర్,బీదం గురునాథ్ యాదవ్,జీవి నాయుడు,రెడ్డిబూ,హసీనా,నాగమణి మరియు పెద్ద ఎత్తున టిడిపి శ్రేణులు పాల్గొన్నాయి.

# అదుపుతప్పి మోరి గుంతలో పడి ద్విచక్ర వాహనదారుడు మృతి

ములకలచెరువు, మేజర్‌న్యూస్ : ములకచెరువు నుంచి మదనపల్లి వరకు చేపట్టిన రహదారి పనులు పనులు గత రెండు నెలల క్రితం చేపట్టారు.రోడ్డు పనుల్లో భాగంగా స్థానిక సిండికేట్ బ్యాంక్ ఎదురుగా మోరి ఏర్పాటు కోసం గుంత తవ్వి వదిలేసారు.అయితే ములకలచెరువు మండలం సోంపల్లి పంచాయతీ, బత్తినివారిపల్లి చెందిన రవీంద్ర(45) బుధవారం రాత్రి 8 గంటల సమయంలో సొంత పనుల నిమిత్తం మలకలచెరువు వచ్చి పనులు ముగించుకొని తిరిగి ఇంటికి వెళుతుండగా సిండికేట్ బ్యాంక్ సమీపంలో మోరి కోసం ఏర్పాటు చేసిన గుంతకు రోడ్డుపై ఎలాంటి సూచిక బోర్లు ఏర్పాటు చేయకపోవడంతో రవీంద్ర ద్విచక్ర వాహనంలో నేరుగా రోడ్డుపై రావడంతో గుంతలోపడ్డాడు. ఈ ప్రమాదంలో రవీంద్ర తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికులు గమనించి ములకలచెరువు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స అనంతరం మదనపల్లి జిల్లా ఆసుపత్రికి తరలించారు.పరిస్థితి విషమించడంతో అక్కడినుండి బెంగళూరు తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్త మదనపల్లి ప్రభుత్వాసుపత్రి తరలించారు. మృతుని భార్య ఫిర్యాదు మేరకు కేసివిఆర్ కాంటాక్ట్ సిబ్బందిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు మలకలచెరువు ఎస్ఐ తిప్పేస్వామి తెలిపారు. రవీంద్ర మృతదేహానికి తంబళ్లపల్లి నియోజకవర్గ టిడిపి జనసేన ఉమ్మడి అభ్యర్థి దాసరిపల్లి జయచంద్ర రెడ్డి నివాళులర్పించి అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి అండగా ఉంటానని ధైర్యం నింపారు.